తెలుగులో
వెలువడుతున్న
ఏకైక
హాస్య మాస పత్రిక

# హాస్యానందం

సంపూర్ణ హాస్య మాస పత్రిక


మార్చి-2023 వెల: ₹20


## బంగారుతల్లి పురస్కారం-2023

## NCCF కార్టూన్ పోటీ ఫలితాలు

## ఔత్సాహిక మహిళ కార్టూనిస్టులకు గొప్ప అవకాశం

## శ్రీ దండెంరాజు ఫౌండేషన్ నిర్వహించిన 'అమ్మాయే నవ్వితే' కథల పోటీ ఫలితాలు






# KNR PROPERTIES



Ramakrishna Reddy

Buy / Sell / Lease

Commercial Buildings, Office Space,
Independent Houses, Villas,
Apartment Flats, Plots & Lands





హైదరాబాద్ హైటెక్ సిటీ, మాదాపూర్,
గచ్చిబౌలి, కోకపేట, జూబ్లి హిల్స్,
బంజారా హిల్స్, సోమాజిగూడ ప్రాంతంలో,
అపార్ట్‌మెంట్ ఫ్లాట్స్, కమర్షియల్ బిల్డింగ్స్,
ఆఫీసు స్పేస్‌లు, స్థలాలు, ఇండ్లు, విల్లాస్‌లు
మరియు

**HMDA & DTCP OPEN PLOTS**

(200, 300, 500, 1000 గజాలు) &
ల్యాండ్స్ అమ్మబడును
మరియు కొనబడును.

**BANK LOAN AVAILABLE**

**Contact No :**

**80000 45500**

తెలుగులో వెలువడుతున్న ఏకైక హాస్యమాస పత్రిక

# హాస్యానందం

జీ'వనం'లో నవ్వు
నవ వసంతం

**మార్చి-2023**
**20వ సంవత్సరం**
**225 వ సంచిక**

*Publisher& Editor-*
*Ramu.P*

*Full Pillar* :
Bnim

*Cartoon Feature Editor*:
Bachi

*D.T.P:*
P. Ramalakshmi, 9440304993

*Digital Media Director:*
Surya

*Well Wishers:*
Dr.K.V.Ramanachary, *(I.A.S.Retd)*
Tanikella Bharani
Dr.Sudarsan
K.V.V.Satyanarayana
Dr.V.V.Rama Kumar
Gudibandi Venkata Reddy



ముఖచిత్రం: వసంత కన్య
చిత్రకారులు: పి.పి.నాయుడు
కార్టూన్: గోపాలకృష్ణ

*Prize Sponsers*
K.V.V.Satyanarayana,
*Cartonist* JSR
K.Sundaresayya &
Satyavathi
*Cartonist* Ramprasad
North Coastal Andhra
Cartoonists Forum
Md.Raj Mohammed

**సంవత్సర చందా-రూ.300/-**
(పోస్టల్ చార్జీలతో)

**2 సంవత్సరాల చందా-రూ.500/-**
(పోస్టల్ చార్జీలతో)

**జీవిత చందా- రూ.5000/-లు**

*Creative Team*
Kandlakunta SarathChandra
Vadlamannati Gangadhar
Dayakar
Sangram
Krishna
Bomman
GopalKrishna
Venkat
Muralidhar

Editorial Office:
**HASYANANDAM**
# 8-215/4, Near Ramalayam,
**Po:YERRABALEM-522 503**
Mangalagiri Mandal, Guntur dist.
*Ph* : **9849630637**

email:
**hasyanandam.mag@gmail.com**
web:
**www. hasyanandam.com**

**Hyderabad & Secunderabad Distributor:**
M.Panduranga,
**Risingsun News Agency**
Abids, Hyderabad.
Cell. 9666680857.

గమనిక:
ఈ పత్రికలో ప్రచురింపబడే వ్యంగ్య, హాస్య రచనలు, కార్టూన్లు కేవలం హాస్యం కోసం ప్రచురించినవి మాత్రమే. ఏ వ్యక్తిని గాని, సంస్థని గాని కించపరచాలన్నది మా అభిమతం కాదు. ఈ పత్రికలో ప్రచురించిన రచనలన్నీ ఆయా రచయితల వ్యక్తిగత అభిప్రాయాలు మాత్రమే.

Smile in Every Page...Satisfaction in Every Smile

# బహుమతి పొందిన కథలు


| | | |
|---|---|---|
| సిరిమల్లె పూవల్లె నవ్వు | -సింహ ప్రసాద్ | -12 |
| బోల్తా | -కొమ్ముల వెంకట సూర్యనారాయణ | -15 |
| భావ సేవిక | -ఆర్.సి.కృష్ణ స్వామి రాజు | -16 |
| మారేదే లే...! | -గొర్తివాణిశ్రీనివాస్ | -18 |
| నీవుంటే వేరే వంటెందుకూ... | -కోనే నాగ వెంకట ఆంజనేయులు | -21 |
| అమ్మాయే నచ్చితే | -నామని సుజనాదేవి | -24 |
| అమ్మాయి నవ్వింది! | -పి.వి. రామ శర్మ | -30 |
| అమ్మాయి నవ్వు | -ములుగు లక్ష్మీమైథిలి | -32 |
| ఆరని కాష్టాలు-ఆగని కష్టాలు | -శ్రీనివాసరావు తిరుక్కోవుళ్ళూరు | -35 |
| గుండె లయ తప్పింది | -తెలికిచెర్ల విజయలక్ష్మి | -37 |
| 'అమ్మాయే నవ్వితే'... | -మన్నవ నాగ లలిత శ్రీదేవి | -39 |
| ఎదురింటావిడ నవ్వింది!! | -భాగ్యలక్ష్మి అప్పికొండ | -41 |
| పంచ్ | -భాగవతుల భారతి | -44 |
| పాపం బుచ్చిబాబు! | - డి.వి.డి.ప్రసాద్ | -46 |
| వెన్నెల నవ్వు | - శ్రీదేవి విన్నకోట | -48 |








## శీర్షికలు


| | | |
|---|---|---|
| ఈ నెల ప్రోత్సాహక బహుమతులు | | -7 |
| తెలుగా... మజాకా | -డాక్టర్ కప్పగంతు రామకృష్ణ | -10 |
| ఫన్‌పంచ్ | -గుండు సుదర్శన్ | -28 |




## స్పెషల్స్


| | |
|---|---|
| కార్టూన్ పోటీ బహుమతి ప్రదానోత్సవం | -9 |
| NCCF కార్టూన్ పోటీ ఫలితాలు | -26 |
| అమ్మాయే నవ్వితే | -34, 54 |
| బుక్‌ఎగ్జిబిషన్‌లో హాస్యానందాలు | -38 |


## కార్టూన్ శీర్షికలు


| | | |
|---|---|---|
| అబ్బాయి పెళ్ళి | -జయదేవ్ | -13 |
| చేపా చేపా నవ్వించమ్మా | -మల్లాది వెంకటకృష్ణమూర్తి | -17 |
| నవ్వుకొమ్మచ్చి | -సరసి | -19 |
| ఈ నెల దినం | -రామ్‌శేషు | -20 |
| భలే బాస్ | -బొమ్మన్ | -22 |
| కార్టూన్ బరస్ట్ | -వడ్డేపల్లి వెంకటేష్ | -25 |
| హాస్యబ్రహ్మలు | -అంతోటి ప్రభాకర్ | -40 |
| దెయ్యాల గోల | -ఎన్.పి.ఎస్.రావు | -45 |
| ఏడువారాలనగలు | -ఎస్.వి.రమణ | -47 |


## ఈ సంచికలో కార్టూనిస్టులు

- జయదేవ్
- సరసి
- బాచి
- గాంధీ
- గోపాలకృష్ణ
- నాగిశెట్టి
- ప్రసిద్ధ
- రామ్‌శేషు
- శంబంగి
- భగవాన్
- దొరశ్రీ
- శర్మ
- టి.ఆర్.బాబు
- చక్రవర్తి
- సునీల్
- బొమ్మన్
- ఎన్.పి.ఎస్.రావు
- భాను
- ఎమ్.ఎ.రవూఫ్
- శేఖర్
- పి.పి.నాయుడు
- దొరశ్రీ
- శేషయ్య
- ధర్
- అర్జున్
- వడ్డేపల్లి వెంకటేష్
- డేవిడ్
- అరుణ్
- భాను
- కృష్ణ
- విజయ్
- వినోద్
- పెండెల
- రవిప్రసాద్
- సీతారామ్
- జెఎన్నెమ్
- తోపల్లి ఆనంద్
- నాథ్
- సత్యప్రసాద్
- మణి
- దాస్
- రావెళ్ళ

## హాయ్...సానందంగా...



**హాస్యానందం అభిమానులకు...**
**ఆప్తులకు... హాస్యప్రియులకు సన్నిహితులకు**
**ఉగాది శుభాకాంక్షలు!**

సృష్టికర్త మనుషుల్ని సృష్టిస్తూ... సుఖ, సంతోషాలు మనుషుల కోసం ఎక్కడ అమర్చాలా... అని ఆలోచిస్తూ... ఆలోచిస్తూ– చివరకు మనుషులు పొందే ఆనందం, మనశ్శాంతి వారిలోనే పెట్టి... దాన్ని ఎవరు గ్రహిస్తారో వారే సుఖ, సంతోషాలను పొందుతారని నిర్ణయం తీసుకున్నారు. అదండి విషయం! ఎక్కడెక్కడో అనందాన్ని వెతుక్కుంటూ నానాపాట్లు పడుతున్న మనం ఆ 'పాయింట్'ని మిస్ అవుతున్నాం!

ఈ మధ్యకాలంలో మనుషులకు అసహనం చాలా సహజగుణం అయిపోయింది...దాంతో స్నేహాలు, బంధుత్వాలు దూరం చేసుకుంటున్నారు. తమ మాటే నెగ్గాలనే 'అహం' అగ్నికి ఆజ్యం పోసినట్లు మరింత తోడయ్యింది... మరొక దురదృష్టం ఏమిటంటే...సోషల్ మీడియా! వారి వారి భావజాలలాను మనుషులపై రుద్దీ వారికి లేని ప్రశాంతత మనకీ లేకుండా చేస్తున్నారు...ప్రశాంతంగా ఆలోచించడానికి కూడా టైం లేకుండా పరుగెడుతున్న జనం– మనశ్శాంతి కోసం 'ఆర్ట్ ఆఫ్ లివింగ్' కోర్సులలో డబ్బులు కట్టీ మరి చేరుతున్నారు. మనసారా నవ్వలేకుండా ఉన్నారు... నలుగురితో కలవలేక పోతున్నారు. కష్ట సుఖాలు పంచుకోలేకపోతున్నారు... కారణం తెలుసుకుని, కారణం లేకుండా గీసుకున్న 'గీత'ని చెరిపేస్తే ఆనందం మన వెంటే ఉంటుందనేది సత్యం! ఎలాంటి భేషజాలు లేకుండా 'మనవాళ్ళ'తో మాట్లాడదాం!... భావాలు పంచుకుందాం... మనం కనిపెట్టిన ఈ 'మనశ్శాంతి' అందరికీ పరిచయం చేద్దాం! అసహన రహిత సమాజం కోసం ఈ రోజు నుంచే ప్రయత్నం చేద్దాం! దైవం ఏర్పరచిన... మన హృదయాలలోనే వున్న 'ఆ' 'మనశ్శాంతి' కనిపెట్టడానికి ఈ కొత్త సంవత్సరంలో నిర్ణయం తీసుకుని, సుఖసంతోషాలను మన సొంతం చేద్దాం!

అందరూ హాయిగా, ఆనందంగా, ఆరోగ్యంగా ఉండాలని కోరుకుంటూ.....

Ramu P



సౌజన్యంతో

హాస్యానందం నిర్వహించిన

# అమ్మాయే నవ్వితే...

## కథల పోటీ ఫలితాలు

శ్రీదండెంరాజు ఫౌండేషన్–శ్రీడి.ఎన్.వి.రామశర్మ గారి సౌజన్యంతో హాస్యానందం నిర్వహించిన ఈ కథల పోటీకి మంచి స్పందన లభించింది.

ఈ పోటీని దిగ్విజయం చేసిన రచయిత(త్రు)లకు అభినందనలు. విజేతలకు శుభాకాంక్షలు.

ఈ పోటీకి 220 కథలు వచ్చాయి. అయితే మేము ప్రకటించిన బహుమతులు 15... కనుక వినూత్నంగా ఉన్న 15 కథలకు బహుమతులు ఇవ్వడం జరిగింది. నిబంధనలకు లోబడి లేని కథలను ఎంపిక చేయలేదు... అంతేగాని అది నచ్చక మాత్రం కాదు.

పోటీ నిర్వహకులు శ్రీ డి.ఎన్.వి.రామశర్మ గారికి కృతజ్ఞతలు.

ఇన్ని కథలు ఓపికగా చదివి 15 కథలని సెలెక్ట్ చేసిన న్యాయ నిర్ణేత 'కళారత్న' శ్రీబ్నిం గారికి కృతజ్ఞత పూర్వక నమస్కారాలు.

ఒక అబ్బాయి నవ్వితే... ఎందుకు నవ్వాడని నానా రకాలుగా అర్థాలు వెతుక్కుంటారు... కానీ ఒక అమ్మాయి నవ్వితే మాత్రం... కారణం ఏమైనా... ఒకే అర్థం తీసుకుంటారు!

ఈ కథల పోటీకి భూమిక ఇదే!...

ఎందుకంటే ఒక అమ్మాయి ఎన్ని కారణాల వలన నవ్వుతుందో... ఈ హాస్య కథలలో వెలికి తీశారు మన రచయితలు, రచయిత్రులు.

అయితే ఈ సందర్భంగా అందరికీ ఒక మనవి ఏంటంటే... హాస్యానందంలో ఏదైనా ఒక పోటీకి కథలు గానీ కార్టూన్లు గానీ పంపించాక, ఆ ప్రకటనలోనే ఎప్పుడు ఫలితాలు ప్రకటిస్తామో తెలియజేస్తాం. ఆ సంచిక వచ్చేంతవరకు వ్యక్తిగతంగా ఫలితాలు ఎవరికీ చెప్పబడదు. చెప్పకూడదు. ఇది పత్రికల సంప్రదాయం, నియమం.

ఈ మధ్యకాలంలో కొంతమంది రచయితలు, కార్టూనిస్టులు 'మాకు బహుమతి వచ్చిందా? రాలేదా? చెప్తే మేము వేరే పోటీలకు పంపుతాం' అని ఫోన్‌లు చేస్తున్నారు. అందరికీ సమాధానం చెప్పడం జరగని పని. దయచేసి అర్థం చేసుకుని, పత్రికలో ఫలితాలు ప్రకటించేవరకు వేచి చూడండి. అన్ని పోటీలకు కనీసం 2 నెలల కాలవ్యవధి ఉంటుంది.

ఈ కథల పోటీ బహుమతి ప్రదానోత్సవం విజయవాడ బుక్ ఫెస్టివల్ సొసైటీ, 4వ అంతస్థు, సమావేశం మందిరంలో మార్చి,19 ఆదివారం జరుగుతుంది.




✦ **ఆర్.పుష్పలత, చెన్నై**

'స్నేహాల్ని కాపాడుకుందాం... మనకు 'ఇంత'మంది ఆప్తులున్నారని గర్వ పడదాం! ప్రాణ స్నేహితులు అనుకునే నలుగురితో స్నేహం కొనసాగిద్దాం!'... అన్న ఎడిటర్‌గారి మాటలు నేడు మనం దూరమవుతున్న (చేసుకుంటున్న), పరిస్థితులను చక్కగా చెప్పారు. అభినందనలు.

✦ **ఎ.కళ్యాణ్‌రామ్, హైదరాబాద్**

హాస్యానందం ఫిబ్రవరి నెలలో ప్రచురించిన మల్లాది ఫర్‌సేల్ కథ చాలా బాగుంది. అలాగ ఈ మధ్య సభల్లో జరుగుతున్న ప్రహసనాలను చాలా చక్కగా 'త్రిసహస్ర కవితా సమ్మేళనం' కథలో చూపించారు. మధ్య పేజీలోఎలాగూ గుండు సుదర్శన్‌గారి పంచ్ సమాధానాలు నవ్వులు పంచిస్తాయి కదా! నిండు నవ్వులప్యాక్ ఫిబ్రవరి హాస్యానందం అనడంలో ఏమాత్రం సందేహం లేదు.



✦ **ఆర్.శ్రీకాంత్, విజయవాడ**

ఫిబ్రవరి హాస్యానందం ముఖచిత్రం చాలా బాగుంది. నేటి ప్రేమలకి అద్దం పట్టాయి కవర్‌పేజీ మీద ఉన్న కార్టూన్. మల్లాదిగారి కథ 'ఫర్‌సేల్' తో పాటు మిగతా కథలు కూడా చక్కగా ఉన్నాయి. కార్టూన్లు కనువిందు చేశాయి. ముఖ్యంగా మధ్యపేజీలో సుదర్శన్‌గారి పంచ్ సమాధాలనకు బొమ్మలు వేస్తున్న సంగ్రామ్‌గారికి అభినందనలు. ఎందుకంటే బొమ్మలు చాలా చక్కగా ఉంటున్నాయి. పత్రికని ఇంత దివ్యంగా తీసుకొస్తున్న మీకు హృదయపూర్వక అభినందనలు.

✦ **ఎస్.గోపాలరెడ్డి, భద్రచలం**

అనుపమపరమేశ్వరన్ ముఖచిత్రంతో వెలువడిన హాస్యానందం కమ్మని కథలతో...చురుక్కుమనే కార్టూన్లతో... మదినిదోచే శీర్షికలతో అలరించింది. ముఖ్యంగా ఇందులో ప్రచురించిన కథలన్నీ బావున్నాయి. హాయ్ సానందంగాలో 'స్నేహాల్ని కాపాడుకుందాం!' అన్న వాక్యం శిరోధార్యం. ఇప్పటి జీవనవిధానానికి ఈ వాక్యాలు అవసరం. ఇక ఇప్పుడిప్పుడే నేను కార్టూన్లు గీస్తున్నాను. నేను కూడా కార్టూన్లు పంపవచ్చునా? లేక ప్రముఖులదే ప్రచురిస్తారా? దయచేసి తెలియజేయండి!

✦ **కె.ప్రమీలారాణి,చెన్నై**


హాస్యానందం ఫిబ్రవరిలో ప్రచురించిన ప్రేమల గురించి కార్టూన్లు నవ్వించాయి...ఆలోచింపజేసాయి. కార్టూన్ యొక్క ముఖ్యోద్దేశం ఈ కార్టూన్లు చూస్తే తెలుస్తాయి. ఆల్ ది బెస్ట్!

# ఈ నెల ప్రోత్సాహక బహుమతులు

మన కార్టూనిస్ట్‌లను ప్రోత్సాహించాలనే సదుద్దేశంతో
ప్రతి నెలా హాస్యానందంకు వచ్చిన కార్టూన్‌లలోంచి కొన్ని మంచి కార్టూన్లకు
**ఇచ్చే ప్రోత్సాహక బహుమతులు.**




కార్టూన్ ఇష్టులు
**శ్రీ కె.వి.వి.సత్యనారాయణగారు**
**ఈ కార్టూన్‌కి రూ.1000/-లు**
బహుమతిగా ఇస్తున్నారు.






కార్టూనిస్ట్
**శ్రీ జె.ఎస్.ఆర్.**
(జె.శ్రీరామచంద్రమూర్తి గారు)
వారి తల్లి దండ్రుల జ్ఞాపకార్థం
**ఈ కార్టూన్‌కి 500 రూపాయలు**
బహుమతిగా ఇస్తున్నారు.








**శ్రీకుప్పచ్చి సుందరేశయ్య,**
**శ్రీమతి సత్యవతి వార్లు**
ఈ కార్టూన్‌కి **500 రూపాయలు**
బహుమతిగా ఇస్తున్నారు.



కార్టూనిస్ట్
**ఎమ్.డి. రాజ్ మహమ్మద్ గారు**
ఈ కార్టూన్‌కి **500 రూపాయలు**
బహుమతిగా ఇస్తున్నారు.



**31,392 నగదు బహుమతులతో...**

# కార్టూన్ పోటీలు

హాస్యానందం సౌజన్యంతో నిర్వహిస్తున్న ఈ కార్టూన్ పోటీలను విజయవంతం చేయాలని మనవి!




## కీ.శే.తోరహతుల వెంకటరత్నం శ్రీమతి వనజాక్షమ్మ దంపతుల పురస్కారం-2023

(వారి జ్ఞాపకార్థం వారి కుమారుడు,కోడలు అందిస్తున్నారు)

**నగదు బహుమతి-10,116/-**
**జ్ఞాపిక+ ప్రశంసాపత్రం**

5 ప్రత్యేక బహుమతులు

**నగదు బహుమతి-1,116/-**
**+**
**ప్రశంసాపత్రం**




## కీ.శే.తోరహతుల నాగేశ్వరరావు పురస్కారం-2023

(వారి జ్ఞాపకార్థం వారి తమ్ముడు,మరదలు అందిస్తున్నారు)

**నగదు బహుమతి-10,116/-**
**జ్ఞాపిక+ ప్రశంసాపత్రం**

5 ప్రత్యేక బహుమతులు

**నగదు బహుమతి-1,116/-**
**+**
**ప్రశంసాపత్రం**

2 పురస్కారాలు 10 ప్రత్యేక బహుమతులు

**గమనిక:**

- ఒకో కార్టూనిస్టు 3 కార్టూన్లు పంపవచ్చును.
- అసభ్యకరమైన కార్టూన్లు నిషేధం!
- క్యాప్షన్‌లెస్ కార్టూన్‌లకు ప్రాధాన్యత.
- క్యాప్షన్ ఉన్నా క్లుప్తంగా, ఏకవాక్యంలో ఉండాలి.
- 300 లో స్కాన్ చేసి మెయిల్ చేయాలి!
- విడివిడిగా ఎంట్రీలు పంపాలి.
- ఏ పురస్కారానికి పంపినది విధిగా రాయాలి.
- తుది నిర్ణయం న్యాయనిర్ణేతలదే. వాదోపవాదాలకు తావు లేదు.

కార్టూన్లు చేరవలసిన ఆఖరి తేదీ: ఏప్రిల్,30, 2023

ఈ మెయిల్‌కి కార్టూన్లు పంపవలెను- hasyanandampoteelu@gmail.com

**ఫలితాలు జూన్,2023 హాస్యానందంలో ప్రచురించబడతాయి!**

# కార్టూన్ పోటీ బహుమతి ప్రదానోత్సవం








**డా॥** కె.వి.రమణగారి ఆశీస్సులతో, శ్రీ గుదిబండి వెంకటరెడ్డి, హాస్యానందం సౌజన్యంతో నిర్వహించిన కార్టూన్ పోటీ బహుమతి ప్రదానోత్సవం, ఫిబ్రవరి, 5న హైదరాబాద్‌లో డా॥ రమణగారి క్యాంప్ ఆఫీసులో జరిగింది.

ఈ సభలో ముఖ్య అతిధిగా డా॥ కె.వి.రమణగారు పాల్గొనగా, లయన్ చిల్లా రాజశేఖర రెడ్డి సభాధ్యక్షత వహించారు. శ్రీ లంక లక్ష్మీనారాయణ సభను ప్రారంభించారు. ఆత్మీయ అతిథులుగా శ్రీ గుదిబండి వెంకటరెడ్డి, శ్రీ పి.రాము పాల్గొన్నారు. బహుమతి పొందిన కార్టూనిస్టులతో పాటు హైదరాబాద్‌కు చెందిన కార్టూనిస్టులు విచ్చేసారు.

అతిథులతో పాటు, బహుమతి పొందిన కార్టూనిస్టులు- శ్రీయుతులు నాగిశెట్టి, గాంధీ, గోపాలకృష్ణ, ఎస్.వి.రమణ, బొమ్మన్, డి.శంకర్ ప్రసంగించారు.

డాక్టర్ రమణగారి జన్మదినం సందర్భంగా ఆయనకు  జీవీఆర్ కల్చరల్ ఫౌండేషన్ తరపున శ్రీ వెంకటరెడ్డి డా॥ రమణగారికి సన్మానించారు.

కార్టూనిస్టుల కోసం ప్రతియేట పోటీలు పెడుతూ ప్రోత్సహిస్తున్న శ్రీగుదిబండి వెంకటరెడ్డిగారికి కార్టూనిస్టుల తరపున కృతజ్ఞతాపూర్వకంగా శ్రీ పి.రాము, డా॥ రమణగారు సత్కరించారు.

శ్రీ గుదిబండి వెంకటరెడ్డి-"వచ్చే సంవత్సరం వచ్చిన కార్టూన్లతో సావనీర్ విడుదల చేస్తా"మన్నారు. సభ ప్రారంభంలో ఏర్పాటు చేసిన సంగీత కార్యక్రమం అందరినీ అలరించింది.








డాక్టర్ కప్పగంతు రామకృష్ణ
*ఆంధ్రప్రదేశ్ తెలుగు, సంస్కృత అకాడమీ పాలక మండలి సభ్యులు*
90320 44115

**"ఆc! తెలుగే కదా!...' అంటూ తీసిపారేస్తాం కానీ... తెలుగు మాట్లాడే విషయంలో, రాసే విషయంలో కూడా ఎంతో జాగ్రత్తగా ఉండాలి! ఒక్క అక్షరం తేడా వచ్చినా అర్థం మారిపోతుంది. చివరకు ఒత్తు తేడా వచ్చినా సరే... అర్థం మారటం సంగతి ఎలా ఉన్నా... మారిన అర్థం కారణంగా వ్యక్తుల మధ్య అపార్థాలు చోటుచేసుకున్న సంఘటనలూ ఎన్నో ఉన్నాయి. ఆధునికత పెరిగిన ఇప్పటి తరంలో భాష కూడా ఎన్నో ఆధునిక పోకడలు పోతోంది.**

**దీని వల్ల అర్థాలు మారి అనర్థాలు జరుగుతున్నాయి. తెలుగు మాట్లాడే క్రమంలో జరిగే పొరపాట్లు, వాటివల్ల జరిగే తప్పులు, వాటిని సరిచేసుకోవాల్సిన విధానాలు అందరికీ తెలియజేయాలనే సంకల్పంతో... భాషా చమత్కారాన్ని ఉపయోగిస్తూ చేస్తున్న ప్రయత్నం ఇది.**

**అ**సలేం జరుగుతోంది... నాకు తెలియాలంతే!... నాకు అర్థం కావాలి! కావాలి!! కావాలి!!! బుల్లితెరలో వచ్చే తెలుగు సీరియల్‌లో చూపించినట్లు నా బుర్రని మూడుసార్లు అటు ఇటూ తిప్పాను. కళ్ళు తిరుగుతున్నట్లు అనిపించింది తప్ప, సమాధానం మాత్రం తట్టలేదు.

ఈ మధ్య ప్రతివాడూ నన్ను చూస్తే భయపడుతున్నాడు. నాకు ఏ విషయం చెప్పాలన్నా కంగారు పడుతున్నారు...

బడిలో పిల్లలంటే మాస్టార్ని కదా... అందుకని భయపడుతున్నారని వదిలేసాను... సహోద్యోగులు తప్పించుకు తిరుగుతున్నారు. తల్లి దండ్రులు బడికి వచ్చినా నన్ను కలవటం తగ్గించేసారు. వీలైతే ఎగ్గొడు తున్నారు కూడా.

ఇంట్లో భార్యా పిల్లలు కూడా ఇప్పుడిదే దారిలోకి వచ్చేసారు.

నా శ్రీమతి మాత్రం చుట్టుపక్కల ఎవరూ లేని సందర్భం చూసి 'పెట్టాల్సిన నాలుగూ' పెట్టేస్తోంది.


స్నేహితులైతే సరే సరి!... నేనేమైనా అనుకుంటాననే భయం, మొహమాటం వాళ్ళకు ఉండదు కాబట్టి, వాళ్ళు కూడా 'పెట్టాల్సిన నాలుగూ' మొహం మీదే పెట్టే (అనే)స్తున్నారు.

నిన్న మొన్నటి దాకా ఏ వీధిలో అయినా సరే... నేను కనబడగానే నమస్కారం పెట్టేవాళ్ళు కూడా ఇప్పుడు అలా చూసీ చూడనట్టు వెళ్ళి పోతున్నారు. చివరకు కిరాణా షాపువాడు కూడా, 'మాస్టారూ... మీరు బిజీగా ఉంటారు. సరుకులు పంపిస్తాను... వెళ్ళి రండి!' అంటూ 'మర్యాదగా' సాగనంపాడు.

అసలు ఏం జరుగుతోంది... నాకు తెలియాలంతే... తెలియాలంతే... తెలియాలంతే!

అలవాటులో పొరపాటుగా మళ్ళీ మూడుసార్లు తల తిప్పాను. తలతిప్పుడు తప్ప ఏం జరుగుతోందో తెలియలేదు.

ఆలోచించడం మొదలుపెట్టాను.




తెలుగు సీరియల్‌లో మాదిరిగా ఏమైనా సుడిగుండాలు తిరుగు తాయేమో అని ఆశగా ఎదురుచూసాను.

ప్చ్!... నేను తప్ప ఏ గుండమూ తిరగలేదు... ఇక, లాభం లేదనుకుని... 'సీరియల్' ని అనుసరించకుండా 'సీ' రియల్ అనుకుని, ఆలోచించడం మొదలుపెట్టాను.

**అసలేం జరిగిందంటే...**

ఆ మధ్యన మా ఊళ్ళోనే ఓ రాజకీయ సభకు వెళ్ళా. జాతీయస్థాయిలో పేరు మోసిన తెలుగు నాయకుడు గుక్క తిప్పుకోకుండా ప్రసంగిస్తున్నాడు.

'వివిధ మతాలు, జాతులు, వర్గాల మధ్య **సమైఖ్యతను** సాధించటం ఈనాడు మన దేశానికెంతో అవసరం'... అంటూ నాయకుడుగారు

ఒత్తి చెప్పారు. ఆయన ఎంతగా గొంతు చించుకున్నా, ఒత్తి పలికినా మనదేశంలో 'సమైఖ్యత' సాధించలేం. ఎందుకంటే 'సమైఖ్యత' అనేది తప్పు పదం.

**'సమైక్యత'** (సమైక్యత అనేది సరైన పదం. సమ+ఐక్యత= సమైక్యత) అని రాయాలి. అదే పలకాలి అన్నాను.

అంతే!... ఏం జరుగుతోందో తెలిసేలోగా నా చెయ్యి పట్టుకుని ఒక్కసారిగా లాక్కెళ్ళిపోయాడు నన్ను ఆ సభకు తీసుకువచ్చిన రాజకీయ మిత్రుడు.

"ఎవరూ వినలేదు కాబట్టి సరిపోయింది కానీ, నీ మాట ఎవరైనా వింటే నా రాజకీయ భవిష్యత్తు **'షూన్యం'** అయిపోయేది" అంటూ నెత్తీ నోరూ కొట్టుకున్నాడు.

"ఒరేయ్! అది 'షూన్యం' కాదురా **'శూన్యం'** అనేసరికి సినిమాల్లో శ్రీకృష్ణుడిలా సెకనులో మాయమయ్యాడు.

ఇది జరిగిన కొన్నాళ్ళకే, ఏదో సాహిత్య సభ ఉందని తెలిస్తే, బడి అవ్వగానే అటు నుంచి నేరుగా సభకు వెళ్ళాను.

అప్పటికే సభ ప్రారంభమైంది.

'నేను మాట్లాడే భాష, రాసే విధానం చాలా **ఖచ్చితంగా** ఉంటాయండీ'... ఇంకా ఏవేవో చెప్పేస్తున్నాడా పేరు మోసిన రచయిత.

అంతే! నవ్వు ఆపుకోలేక బయటకే అనేసా– 'అది మీ వల్ల కాదండీ' అని. ఎంత గొప్ప రచయిత భాష అయినా **'కచ్చితంగా'** మాత్రమే ఉంటుంది. 'ఖచ్చితంగా' ఉండే అవకాశమే లేదు. కచ్చితం అనే మాటకు బదులు ఖచ్చితం అని రాయటం (లేదా పలకటం) వల్ల మీ భాషలో కచ్చితత్వం లోపిస్తుందన్న విషయాన్ని గుర్తించండి మహాశయా..." అన్నానో లేదో...

"మాస్టారూ! మిమ్మల్ని తొందరగా రమ్మని ఇంటినుంచి కబురు వచ్చింద"ంటూ నా చెయ్యి పట్టుకుని లాక్కెళ్ళిందో పెద్ద శాల్తీ.


"ఒక్క నిముషం ఆగవయ్యా!... ఆ వెనకాల బ్యానర్ మీద **'ఆధ్వర్యంలో'** అని రాసారు. అది తప్పు! దాన్ని **'ఆధ్వర్యవం'** అని రాయాలి... ఈ ఒక్కమాట చెప్పేసి వస్తాను అంటూ... లోపలికి వెళ్ళబోతుంటే...

ఆటోని పిలిచి, దారి ఖర్చులతో సహా ఆటో

> **గమనిక:**
> తెలుగు భాషాభిమానులకు వందనాలు! మనం నిత్యజీవితంలో తెలుగులో అలవాటుగా మాట్లాడే కొన్ని పొరపాటు మాటలు వింటుంటాం. ఆ **పొరపాటు** ఏదో? దానికి **సరైన మాట** ఏదో మీరు రాసి పంపిస్తే ప్రతి నెలా హాస్యానందంలో మీ పేరుతో ప్రచురిస్తాం. **–సం॥**

ఖర్చు ఇచ్చి మరీ ఇంటికి పంపించారు... అప్పటికే బయట నాకోసమే సిద్ధంగా ఉన్న సభా నిర్వాహకులు.

ఇవాళ ఆదివారం. బడి లేదు కాబట్టి... కాస్తంత ఖాళీ దొరికింది. కాలక్షేపం కోసం అలా బయటకు వచ్చా.




దారిలో చిన్ననాటి మిత్రుడు కనబడితే కబుర్లు చెప్పుకుంటూ తిరుగుతున్నాం.

అంతలో... అదిగో చూడరా... **'మల్లిఖార్జున స్వామి దేవాలయం'**. అలా వెళ్ళి, దండం పెట్టుకుని వచ్చేద్దాం' అంటూ నా చెయ్యి పట్టుకుని లాగాడు మిత్రుడు.

"ఒరే! ఆగరా!! నువ్వు ఎంత గొప్ప భక్తుడవైనా, ఆ స్వామి అంటే నీకెంత భయం, భక్తి, ప్రేమ ఉన్నప్పటికీ 'మల్లిఖార్జున స్వామి' అనకూడదు రా!... **'మల్లికార్జునుడు'** అని మాత్రమే అనాలి... అంటూ తప్పు దిద్దేసరికి మిత్ర శివభక్తుడు చిన్నబుచ్చుకున్నాడు.

ఇంటికి తిరిగివచ్చేవరకూ మరో మాట మాట్లాడలేదా మిత్రుడు. ఇంతకీ... నేనేం తప్పు మాట్లాడానో... ఎందుకు వాడలా చిన్నబుచ్చుకున్నాడో అర్థం కాలేదు.

రోజులు గడిచిపోతున్నాయి. ఇదివరకటిలా ఎవరూ నాతో మాట్లాడటం లేదు... వీసా ఇంటర్వ్యూలో అడిగినట్లు... ఏవో నాలుగు కుశల ప్రశ్నలు వెయ్యటం, నా సమాధానం కోసం ఎదురు చూడకుండానే వెళ్ళిపోవడం... ఏమిటో ఇదంతా? అర్థం కావడం లేదు.

జాతీయస్థాయి పురస్కారం అందుకున్న ఓ గొప్ప రచయిత పుస్తకావిష్కరణ మా ఊళ్ళోనే ఆ రోజు జరగబోతోందని తెలిసింది. తెలుగు మాస్టార్ని కదా... ఉత్సాహం కొద్దీ సభకు వెళ్ళా! ఎవరూ పిలవకపోయినా సరే!

ఆ ప్రముఖ రచయితను సభలో పరిచయం చేస్తూ ఆయన ఫలానా విషయాల్లో **'ఉద్ధండుడు'** అన్నాడు ఓ అత్యుత్సాహం కలిగిన వక్త.

"నిజానికి, సదరు రచయిత ఎంత గొప్పవాడైనా **'ఉద్దండుడు'** మాత్రమే కాగలడు. ఎందుకంటే, 'ఉద్ధండుడు' అనేది తప్పు పదం. అంత గొప్పవాడి గురించి ఘనంగా చెప్పాలనే ఆవేశంలో 'ఒత్తు' పెడితే 'తప్పు'లో కాలెయ్యక తప్పదు మరి..." అంటూ ఆవేశం ఆపుకోలేక, పక్క కుర్చీలో కూర్చున్న పెద్దమనిషితో అనేసా.

**(ఆ పెద్ద మనిషి ఏం చేసాడో...వచ్చే సంచికలో మరికొన్ని పొరపాట్లను సరిదిద్దుకుంటూ తెలుసుకుందాం!)**

సౌజన్యంతో

'అమ్మాయే నవ్వితే...'

అంశంతో నిర్వహించిన కథల పోటీలో

బహుమతి పొందిన కథ

# సిరిమల్లె పూవల్లె నవ్వు



సింహ ప్రసాద్,
9849061668

**ఆ హాల్లో కామెడీ సినిమా ఆడుతోంది. పేరుకు కామెడీ కానీ, అందులో హాస్యరసం తప్ప అన్ని రసాలూ ఉన్నాయని... నీ-రసమూ ఉందని ప్రేక్షకుల టాక్.**

**అది తెలిసే వచ్చారు బ్రహ్మాజీ, విష్ణురావు, మహేష్. ముందు వరుసలో బైఠాయించిన వారి దృష్టి తెర మీద గాక జనం మీద ఉంది. వెనక్కెనక్కి తిరిగి వారినే గమనిస్తున్నారు.**

జనం మాత్రం సీరియస్‌గా సదరు కామెడీ సినిమా చూస్తున్నారు. కాసేపటికే కొందరు అసహనంగా అటూ ఇటూ కదల సాగారు.

కొందరు నుదురు కొట్టుకుంటున్నారు. మరికొందరు ఖర్మ ఖర్మ అని తిట్టుకుంటున్నారు. ఒకరిద్దరు లేచి వెళ్లిపోయారు. ఒకతను లేచి పోబోతే పెళ్ళాం ఆపేసి, హ్యాండ్ బ్యాగ్ లోంచి తలపోటు బిళ్ళ తీసిచ్చింది. వాటర్ బాటిల్ వంకతో జారుకోబోతే, పక్కవారి బాటిల్ చొరవగా తీసి అందిచ్చింది.

అతడు 'ఎరక్కపోయి వచ్చాను ఇరుక్కుపోయాను...' అని పాడుకుంటుంటే ఆవిడ మోచేత్తో పొడిచింది. నోరు నొక్కుకున్నాడు. ఆ సినిమా హీరో ఆవిడ అభిమాన నటుడాయె. నవ్వకపోయినా, మెచ్చుకోకపోయినా డొక్కా, వీపూ రెండూ కొత్త బ్లేడ్‌తో పొడుగ్గా చీరి కారం పూస్తుంది!

మన త్రిమూర్తుల కళ్లుఒకేసారి 'మెర్ మెర్ మెర్' మంటూ మూడుసార్లు మెరిసాయి.


"ఒకే ఒక్కరు!" ఎక్సైట్ అయ్యాడు బ్రహ్మాజీ.

"ఆ అమ్మాయి నవ్వు అదుర్స్!" అరిచాడు విష్ణురావు.

"వావ్! మగవాడైన వాడెవడు చూసినా కిందపడి దొర్లాల్సిందే!" వంత పాడాడు మహేష్.

"అమ్మాయి అరనవ్వు నవ్వితే చాలు మగాళ్లు చిత్తయిపోతారని మా పీకే ఎప్పుడో తెర చింపి చెప్పాడు తెలుసా! ఆడవారి మాటలకే కాదు నవ్వులకూ బోలెడన్ని అర్థాలు ఉంటాయిరా!" తనకు






తెలియకుండానే భుజాలు తడుముకుంటూ చెప్పాడు బ్రహ్మాజీ.

"అర్థాలకు గోలీ మారో... మనకు వర్కౌట్ అవుద్దా లేదా అన్నది పాయింట్!" మహేష్ గెడ్డం గోక్కున్నాడు.

"మనం ఇచ్చేది ఆషామాషీ ఆఫర్ కాదు... బంపర్ ఆఫర్! ముఖం వెలిసిన సినిమా తారలే మేకప్ సరిచూసుకోకుండానే వచ్చి క్యూ కట్టేస్తారు.... ఇక వీళ్ళెంత బోడి!"

"ఎదురు డబ్బు ఇచ్చినా ఇచ్చేస్తారు గురూ!"

"మనకు కావలసింది డబ్బు కాదు, వెరైటీ నవ్వు. ముద్దు ముద్దుగా ముగ్ధుల్ని చేసి పారేసే నవ్వులు రువ్వాలి! పదవోయ్!"

"ఇప్పుడు వెళ్లి అడిగితే పళ్ళు రాలగొడతారు!" వెనక్కి లాగాడు మహేష్.

"ఆ అమ్మాయిని చూడు... వసంతకోకిలలోని శ్రీదేవిలా ఎంత అమాయకంగా ఉందో. మన మీద చేయి ఎత్తదు. ఎదురు టీ బిస్కెట్లతో ఆతిథ్యం ఇస్తుంది. నాదీ హామీ!" చొక్కా పై బటన్ తీసి ఛాతీ చూపాడు విష్ణురావు.

"ఆమె ఎత్తదు కానీ అటువాడు కాలర్ పట్టుకుంటే, ఇటువాడు చెంపలు వాయగొడతాడు. సినిమా మీది కసి మన మీద చూపిస్తారు... జాగ్రత్త !" ముందు చూపుతో హెచ్చరించాడు బ్రహ్మాజీ.

"ప్రస్తుత పరిస్థితుల్లో వెయిట్ చేయడమే బెటర్!" తల పంకించాడు మహేష్.

"లేత వంకాయి నవ్వినట్టు భలే గమ్మత్తుగా నవ్వుతోంది. టెంప్ట్ అయిపోతున్నారా!" పూరిపోయాడు విష్ణురావు.

"ఆ లేలేత పరువాల పడుచు... తన కొత్త అందాలు కనపడేలా నవ్వితే ఆడియన్స్ థ్రిల్ అయిపోయి మనకు హారతులు పట్టేస్తారు! రేటింగ్స్ ఎక్కడికో దూసుకుపోవడం ఖాయం!" బ్రహ్మాజీ ధీమాగా చెప్పాడు.

ముగ్గురూ రకరకాల కలర్‌ఫుల్ ఊహల్లో తేలిపోతుంటే... ఇంటర్వెల్ ఇచ్చారు.

'బతికాంరా దేవుడా!' అంటూ జనం బయటికి పారిపోయారు.

ఆ అమ్మాయి మాత్రం... నిండు కుండలా కూర్చుని పక్క సీట్లోని వారికి నవ్వుతూనే ఏదేదో చెబుతోంది.

"నా మనసప్పుడే ఆమె పక్కకు పారిపోయి డాన్స్ చేస్తోంది" గొప్పగా చెప్పాడు మహేష్.


పదండి అంటే పదండి ముందుకు అంటూ దూసుకెళ్లారు. ఆ అమ్మాయి ముందు నిలబడి వంకర్లు తిరిగిపోతూ...

"ఓ అందాల బ్యూటీ! మీ నవ్వు సూపర్... అక్షరాలా మీరు నవ్వుల మారాణే. కర్ణుడు కవచ కుండలాలతో పుడితే మీరు యమగా నవ్వే పెదాలతో పుట్టారు. గ్రేట్! హోల్ మొత్తం హాల్లో మీరొక్కరే ఆ కామెడీ కానీ కామెడీ ఎంజాయ్ చేస్తున్నారు.మీ సెన్సాఫ్ హ్యూమర్‌కి హ్యాట్సాఫ్. మీకు ఫిదా అయిపోయాం... మా అన్వేషణ ఫలించింది. మీరే మా లక్కీ మస్కట్ అని ఫిక్స్ అయిపోయాం... ఒకసారి అలా బయటికి వస్తారా!" కోరస్‌గా అడిగారు.

"ముష్టి కావాలా?"

మూర్ఛ పోబోయే నిలదొక్కుకుని వెర్రిగా నవ్వుతూ తల అడ్డంగా ఊపారు.

"సెల్ఫీ అయితే ఇక్కడే తీసుకోవచ్చు!... నో అబ్జెక్షన్!" నవ్వుతూ కాళ్ళాడిస్తూ అంది.



"అహహ అందుకు కాదు. మీ నవ్వులు టోకుగా కావాలి. కొంచెం డీటెయిల్‌గా మాట్లాడుకుందాం రండి!"

"ఓహో టూత్‌పేస్ట్ యాడ్ వాళ్లా! ఆ ముక్క ముందే చెప్పి ఏడ వొచ్చుగా!" లేచి బయటకు నడిచింది.

చంకలు గుద్దుకుంటూ అనుసరించారు. లాంజ్ లోని ఒక కుర్చీని కర్చీఫ్ తో తుడిచి..."కూర్చోండి మేడం. మీరొక్కసారి సిరిమల్లె పూవల్లె నవ్వుతారా ప్లీజ్!" అడిగాడు మహేష్.

జ్యోతి సినిమాలోని జయసుధలా పడీ పడీ నవ్వింది.

వారి ముఖాలు సెవెంటీ ఎం ఎం తెరలయ్యాయి.

"యు ఆర్ సెలెక్టెడ్!" అరిచాడు బ్రహ్మాజీ.

"దేనికో చెప్పి ఏడవకుండా ఈ కాకి అరుపులేంటి!" నవ్వుతూనే విసుక్కుంది.

"సారీ! పాత్రల్ని ఇంట్రడ్యూస్ చేయకుండా క్లైమాక్స్‌లోకి దూకేసాం. మేము టీవీ కామెడీ షోకి ప్రొడ్యూసర్, డైరెక్టర్ అండ్ రచయితలం... ఆ షో కి మీలాంటి నవ్వుల అమ్మాయి కావాలి... అందుకే మిమ్మల్ని ఎన్నుకున్నాం!"

"నాకు యాక్షన్ రాదే!"

"అబ్బే!... నటించాల్సిన అవసరమే లేదు. మా స్కిట్‌లోని వాళ్ళు జోక్ వేసినా వేయకపోయినా, డైలాగ్ చెప్పినా చెప్పకపోయినా, కదిలినా కదలకపోయినా ఊరికే పడీ పడీ నవ్వాలంతే!... అంటే మీరు మా కామెడీ షోకి జడ్జి అన్నమాట!"

"మీ షో పేరేంటి?"

"జంబలకిడిపంబ... నెంబర్ వన్ కామెడీ షో!" భుజాలు పొంగించి మరీ చెప్పాడు విష్ణురావు.

"వెకిలి వేషాలు, బూతు మాటలు కలగలిసిన కుళ్ళు జోకుల పిచ్చి షో మీదేనా! ఆ నరక హింసని గంటల తరబడి చూస్తూ భరిస్తూ నవ్వాలా!" అదోలా చూస్తూ ఇంకేదోలా నవ్వింది.

"యస్! అంతే!! వెరీ సింపుల్... చూశారా చూశారా... మా షో పేరు చెప్పగానే మీరు ఎలా నవ్వారో? దట్ ఈజ్ ద గ్రేట్ నెస్ ఆఫ్ అవర్ యూనీక్ షో!" కాలర్ ఎగరేసాడు బ్రహ్మాజీ.

ఆమె చటుక్కున లేచి కొంగు బొడ్లో దోపుకుని, ఓ మూలన పెట్టి ఉన్న చీపురు అందుకుంది.

మొహా మొహాలు చూసుకున్నారు.

"మీకు అక్కలూ...చెల్లెళ్ళూ...అమ్మలూ... కూతుళ్లూ లేరా చవటల్లారా! మీ దరిద్రగొట్టు షోకి జడ్జీగా ఉండి చావాలా!.. జడ్జీలెక్కడైనా అలా పిచ్చివాళ్ళా నవ్వుతారేంట్రా మడ్డి వెధవల్లారా!" ఎడా పెడా వాయించేసింది.

కుయ్యో మొర్రో అని ఏడుస్తూ పిచ్చిగా చూశారు ఆ ముగ్గురూ.

వారి దీనావస్థ చూసి ఆమె నవ్వింది. అలాంటి నవ్వు వాళ్ళు జన్మలో చూసెరగరేమో, ముఖం ఎక్కడ దాచుకోవాలో తెలీలేదు !



# కర్మయోగికి నివాళులు!

ఎందరో మహానుభావులు... అందులో కొందరు 'గొప్ప' మహానుభావులు! ఎందుకంటే, వాళ్ళు ఎంత గొప్ప వాళ్లో వాళ్ళకి తెలియదు. అలా తెలియనప్పుడే అహం లేకుండా, నిర్మలంగా, నిరాడంబరంగా వుండటం సాధ్యం.

అలాంటి నిశ్చల యోగి **కె.విశ్వనాథ్ గారు!**

ప్రతిభ, సృజనాత్మకత ఒక పరిమళం!...కీర్తి ఒక పరిమళం!... సంస్కారం ఒక పరిమళం!...వ్యక్తిత్వం ఒక పరిమళం!... ఒక్కొక్కరు ఒక్కో పరిమళంతో ప్రకాశిస్తారు. ఈ పరిమళాలన్నిటినీ తనలో నింపుకున్న ఒక అపురూప పుష్పం పేరు... విశ్వనాథ్!


పువ్వు వెళ్ళి పోయింది... మనందరికీ ఆ పరిమళాలు జ్ఞాపకాలుగా మిగిలి పోయాయి. అవి గుర్తు చేసుకున్నపుడల్లా మనకి సంతోషాన్ని, సాంత్వననీ కలిగిస్తాయి!

కలుషితమౌతున్న హృదయాల్ని, కల్మషాల్ని చూస్తున్న కళ్లనీ క్షాళన చెయ్యాలంటే, (ఐ మీన్ కడిగెయ్యాలంటే) గుండెకి ఆర్ద్రత కావాలి. మనసుల్ని కడిగిన ముత్యాల్లా చెయ్యటానికి స్వచ్ఛమైన, నిర్మలమైన గంగాజలం లాంటి సృజనని సినిమాల రూపంలో మనకి అందించారు. అవి చూసినప్పుడల్లా మన గుండెల్ని ఆర్ద్రీకరిస్తాయి!

నేను వారి దర్శకత్వంలో 'శుభప్రదం' సినిమా చేశాను. షూటింగ్ కేరళలో. ఆ సమయంలో ఆయనతో గడిపిన రోజుల్లో ఎన్ని విలువైన జ్ఞాపకాలో!

వారితో సాన్నిహిత్యం నా అదృష్టం. ఎన్నో సందర్భాల్లో వ్యక్తిగతంగా ఆయన నా పట్ల చూపిన ఆపేక్ష, వాత్సల్యం ఎప్పటికీ మర్చిపోలేనివి. వారితో కలిసి వారి చిత్రాల్ని కొన్నిటిని చూసే అవకాశం కల్గిన కొద్ది మందిలో నేనూ ఒకణ్ణి... ఎప్పటికీ పచ్చగా ఉండే పసిడి జ్ఞాపకం!

మనల్ని వదిలి వెళ్ళి పోయిన ఆప్తులందరినీ కీర్తిశేషులంటాం! కానీ, ఆ పదానికి అర్థంగా కొందరే నిలుస్తారు... వారిలో విశ్వనాథ్ గారు ఒకరు!



పరిపూర్ణ జీవితం గడిపిన ఆ కర్మయోగికి నిండు మనసుతో నివాళులు అర్పిస్తూ.....

**-డా.సుదర్శన్**

సౌజన్యంతో
'అమ్మాయే నవ్వితే...'
అంశంతో నిర్వహించిన కథల పోటీలో
బహుమతి పొందిన కథ

# బోల్తా



కొమ్మూల వెంకట సూర్యనారాయణ,
9949602721

**పట్టరాని సంతోషంతో నవ్వుతో ఉండే ఎమోజీలాంటి మొహంతో వెలిగిపోతున్న కార్తీక్‌ని చూసి అతని మిత్రుడు వినోద్ - "ఏంటీ విషయం?" అని అడిగాడు.**

**"ఏం లేదురా! వన్ సైడ్ లవ్‌తో సాగుతున్న నా ప్రేయసి సుహాసినితో లవ్... ఈ రోజు తన నవ్వు మొహంతో పెట్టిన ఫొటోతో టూ సైడ్ లవ్ గా మారిందిరా!" అన్నాడు.**

"మరి నువ్వేమని జవాబిచ్చావు?" అన్నాడు వినోద్.

"నీ బుగ్గ గులాబి పువ్వు...నీ నవ్వు మల్లెపువ్వు... నీ కోసం కరిగిస్తా నా ఒంట్లో కొవ్వు!... ఎన్ని వేలతో కొనగలను నీ లవ్వు?" అని మెసేజ్ చేశా అన్నాడు.

"దానికి సమాధానంగా తను ఏమని జవాబిచ్చింది?" అడిగాడు వినోద్.

"తన మరొక నవ్వు మొహంతో ఉన్న ఫొటో పెట్టింది!... ఎప్పుడు చూసినా నీ నవ్వు మొహంతో ఉన్న ఫొటోలేనా?... ఒక్కసారి మాట్లాడొచ్చు కదా!" అని మెసేజ్ చేశాను.

"అమ్మో! ఇంకేమైనా ఉందా? మా వాళ్ళకి తెలిస్తే చీల్చి చెండాడేస్తారు!... అందుకే ఇట్లా వాట్సప్ మెసేజ్‌లు పెట్టేది" అని వాట్సప్ మెసేజ్ పెట్టింది.



"అయితే మీ ప్రేమ పట్టాలు ఎక్కినట్లే!..." అన్నాడు వినోద్.

"అవును! పట్టాలు ఎక్కింది... ఇక పగ్గాలు చేపట్టాలి!" అన్నాడు కార్తీక్.

ఇలా వాళ్ళ ప్రేమ మూడు ఎమోజీలు ఆరు వాట్సప్ మెసేజ్‌లుగా సాగిపోతున్న తరుణంలో ఒక రోజు హడావిడిగా కార్తీక్, వినోద్ దగ్గరికి వచ్చి- "ఒరేయ్! సుహాసిని నిన్న వాట్సప్‌లో... 'ఎన్ని వేలతో కొనగలను నీ లవ్వు... అన్నావుగా...ఎన్నో వేలు వద్దు! నాకు ఇప్పుడు అర్జంటుగా అవసరపడింది... ఒక ఐదు వేలు నా వాట్సప్ నెంబర్‌కి గూగుల్ పే చేయవా' అని బుంగ మూతి ఎమోజీతో మెసేజ్ పెట్టిందిరా! వెంటనే ఐదువేలు పంపేసా! ఇక అక్కడినుండి నా నెంబర్ బ్లాక్ చేసిందిరా!" బావురుమన్నాడు.

"మరి ఇంకేం చేస్తావు?... నోరు మూసుక్కూర్చో!... పేద్ద ఆ మధ్య అర్జంటు పని పడి ఒక వేయి రూపాయలు నేనడిగితే... "డబ్బులేమైనా చెట్టుకు కాస్తున్నాయా!... అన్నావుగా! మరి అలా ఎలా పంపేసావు?" అన్నాడు... తనను అవమానించిన వారం తరువాత.

కార్తీక్‌కి తెలియని తన వేరే వాట్సప్ నెంబర్ నుండి సుహాసినికి తెలియకుండా ఆమె నవ్వుతున్న ఫొటోలను తీసి కార్తీక్‌కి పంపి... ఈ తతంగమంతా నడిపి... అలా ఒక వేయి కాకుండా ఐదువేలు గుంజిన వినోద్, తనలో తనే ముసిముసిగా నవ్వుకుని... తిరిగి ఆ డబ్బులు కార్తీక్ చేతిలో పెట్టి...

"ఎంతో అవసరమైతే తప్ప స్నేహితుడి దగ్గర చేయి చాచనని నీకు తెలుసుకదా?... నువ్విలా అనేసరికి నీ తప్పు తెలుసుకుంటావనే ఇలా చేసాను!" అని చెప్పేసరికి...

"తన తప్పుని క్షమించమ"ని వేడుకున్నాడు కార్తీక్.

సౌజన్యంతో
'అమ్మాయే నవ్వితే...'
అంశంతో నిర్వహించిన కథల పోటీలో
బహుమతి పొందిన కథ

# భావ సేవిక



ఆర్.సి.కృష్ణ స్వామి రాజు
9393662821

**'సృజన' కార్పొరేట్ హాస్పిటల్‌లో రెండు రోజులుగా నర్స్ ఉద్యోగాలకు ఇంటర్వ్యూలు జరుగుతున్నాయి.**

**బయోడేటాలను క్షుణ్ణంగా పరిశీలించిన సెలక్షన్ కమిటీ మెరికల్లాంటి అమ్మాయిల లిస్టు ఒకటి తయారు చేసింది.**

**ఫైనల్ సెలెక్షన్ కోసం హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ ఆసిఫ్ వద్దకు పంపింది.**

**అలా ఎంపిక అయిన వారిలో హారతి కూడా ఉంది.**

అయిదు అడుగులకెక్కువ, ఆరడుగులకు తక్కువ అయిన అందాల ముద్దుగుమ్మ హారతి. మిలమిలమెరిసే ముక్కు పుడక ఆమె ముఖానికే అందం. తల స్నానం చేసి విరబోసిన వెంట్రుకలలో ఆమె తురిమి ఉన్న ఎర్ర గులాబి చూడ ముచ్చటగా ఉంది.


ఇంగ్లీషు హెల్త్ మేగజైన్లో రాసి ఉన్న 'టెన్ టిప్స్ ఫార్ హెల్తీ హార్ట్' ఆర్టికల్ చదువుతూ కూర్చుంది. అటెండర్ వచ్చి పేరు పిలవడంతో స్ప్రింగ్ డోర్ తీసి ఎం.డి. గదిలోకి వెళ్ళింది.

తన చందనం రంగు చీరకు చల్లి ఉన్న విదేశీ పరిమళం సువాసనలు గుప్పుమనడంతో తలెత్తి చూశాడు ఆసిఫ్.

చిన్న నవ్వు నవ్వి నమస్కరిస్తూ తనకు కేటాయించిన సీటులో కూర్చుంది.

లాప్‌టాప్ ఓపెన్ చేసి హారతి బయోడేటా అంతా చదివాడు ఆసిఫ్. ఆమె పుట్టిపెరిగింది, చదివింది త్రివేండ్రమని, తండ్రి ఉద్యోగరీత్యా ఇటీవలే హైదరాబాద్‌కు వచ్చి చేరారని తెలుసుకున్నాడు.






"కేరళలో కొబ్బరి నూనె వంటలు మాకు చప్పగా అనిపిస్తాయి... మరి మీకు ఇక్కడి వంటలు ఎలా ఉంటున్నాయి" అని వచ్చీరాని మలయాళం భాషలో సరదాగా అడిగాడు.

ఆమె నవ్వుతూ–

"కొబ్బరి నూనె వాడిన వంటలే మాకు రుచిగా అనిపిస్తాయి. అందుకే ఎక్కడా బయట తినం... ఎంత ఆలస్యమైనా ఇంటికే వెళ్లి తింటాము." అని బదులిచ్చింది.

ఆసిఫ్ చిరునవ్వు నవ్వి ఇంగ్లీషులో–

"మీ అర్హతలు, అనుభవం...అన్నీ బాగున్నాయి కానీ మిమ్మల్ని ఎంపిక చేయడంలో ఓ ఇబ్బంది ఉంది. అది ఏమిటంటే... ఈ సిటీలో పేరెన్నిక గన్న హార్ట్ హాస్పిటల్ మనది. ఇక్కడికి వచ్చే పేషెంట్లు చాలావరకు హిందీ, తెలుగు మాట్లాడేవారే. మీ బయోడేటా మేరకు మీకు మలయాళం, ఇంగ్లీషు తప్ప ఇతర భాషలేవీ రావని తెలుస్తోంది... ఇక్కడ ఎలా పని చేయగలరు?...మీ ఉద్యోగానికి న్యాయం ఎలా చేయగలరు?" అని అడిగాడు.

'అది పెద్ద ఇబ్బందే కాదు' అన్నట్లుగా ఆమె అరనవ్వు నవ్వుతూ–

"ఆ రెండు భాషలూ చిన్నచిన్నగా నేర్చుకుంటాను సార్! అయినా నేను రోగులు మాట్లాడే భాషను మాట్లాడలేక పోవచ్చు కానీ... నాకు నవ్వడం తెలుసు. పని చేస్తున్నంతసేపూ నేను నవ్వుతూ ఉండగలను." అంది.

తన రివాల్వింగ్ చైర్‌ని కొంచెం ముందుకు జరిపి ఆసక్తిగా ఆమె వైపు చూశాడు ఆసిఫ్.

చల్లటి ఎయిర్ కండిషన్ గాలికి, ఎగురుతున్న తల వెంట్రుకలను సర్దుకుంటూ ఆమె–

"వారు మాట్లాడే భాషలు నాకు తెలియక పోవచ్చు. కానీ వారి భావాలను... బాధను... అర్థం చేసుకునే 'మానవ భాష' మాత్రం నాకు బాగా తెలుసు. అది సృష్టిలో ఎక్కడైనా ఒకటే అనుకుంటాను. మతం, భాష, రంగు, ప్రాంతాలకు అది అతీతం కూడాను.

హాస్పిటల్‌లో ఉన్నవారి మానసిక స్థితి అంచనా వేసే శక్తి నాకుంది. కళ్ళతో వారి సాధకబాధకాలు గుర్తించి, స్పందించగలను. వారి ఇబ్బందులను చిరునవ్వుతోనే హృదయంలో మోస్తూ సేవలందించగలను. నేను అందించే చిరునవ్వులు వారి జీవితాల్లో ఆశ, ధైర్యం, సంతోషాలను నింపగలవు. వారి ఆరోగ్యాన్ని మెరుగుపరచగలవు" అని విశ్వాసంగా చెప్పింది.

ఆమె మాటలకు ఆసిఫ్–

'ఆc!...' అని కాసేపు నోరు తెరిచి...


"ఓకే!...మీరు వెళ్ళొచ్చు!..." అన్నాడు.

మెరిసే కళ్ళతో చిన్నగా లేచి నవ్వుతూ బయటికి వెళ్తోంది హారతి.

ఆమె తలలోని ఎర్ర గులాబి చిరుగాలికి అటూ ఇటూ ఊగుతోంది.

నవ్వుకున్న బలం విడమర్చి చెప్పిన హారతిని ఆరాధనగా చూస్తూ...

లాప్‌టాప్‌ను ముందుకు జరిపి... ఆసిఫ్ 'సెలెక్టెడ్' అనే పచ్చ బటన్ పై 'టిక్' కొట్టాడు.



సౌజన్యంతో
'అమ్మాయే నవ్వితే...'
అంశంతో నిర్వహించిన కథల పోటీలో
బహుమతి పొందిన కథ

# మారేదే లే...!



గొర్తివాణిశ్రీనివాస్,
9441345651

**"ఇడ్లీ నోట్లో కుక్కుకుని మాట్లాడకపోతే మింగిచెప్పొచ్చుగా!... ఏం అర్థమై చావట్లేదు!" అంది మధూ భార్య గ్లాసులో సగం నీళ్లు అతని నోట్లో పోస్తూ.**

**"ఆఫీసుకు బయలుదేరే తొందరలో టిఫిన్ కుక్కుకు తినడం అలవాటై పోయిందోయ్!" అన్నాడు మధు. బుగ్గలనిండా కూరుకున్న ఇడ్లీ మింగుతూ.**

టిఫిన్ సగం నమిలి సగం మింగి ఇంకో సగాన్ని నీళ్లతో లోపలికి తోసేసి... సగం సగం పౌడర్ మొహానికి రాసేసుకుని సగం టక్కు, సగం బెల్ట్ ఈలోగా సగం లిఫ్ట్ డోర్ తెరిచిపెట్టి, షూస్ సగం పాలిష్ చేసి సగం తొడుక్కుని లిఫ్ట్‌లోనే మిగతా సగం కానిచ్చాడు.

అరవై స్పీడ్‌తో బండి నడిపినా ఇరవై నిమిషాలు ఆఫీసుకు ఆలస్యంగా వచ్చాడు. వస్తూనే ముందుగా కనిపించే స్టాఫ్ సరోజ వంక చూసాడు.

సరోజ చిన్నగా నవ్వింది.

'హమ్మయ్య' అనుకుని, గుండెలనిండా గాలి పీల్చుకుని తన సీట్లో కూలబడ్డాడు.

"ఏవోయ్ నిత్య పెళ్ళికొడకా! పెళ్ళై రెండు నెలలైనా... ఇంకా తెల్లారి తొందరగా లేవలేక పోతున్నావా?" పక్కసీటు పరమేష్.

రెండు నెలలుగా వేసే ఒకే జోకు మళ్లీ వేసేసరికి, మధు సగం నవ్వి-

"ఏవిటో సార్! తెమల్లేకపోతున్నాను. అక్కడికీ మా ఆవిడే టిఫిన్ సగం నోట్లో పెడుతుంది." అన్నాడు.

"ఇతగాడి వరస నాకు ముందునుంచీ తెలుసు. బడి నుంచి కాలేజీ వరకూ మేం కలిసి చదువుకున్నాం. ఒక్క రోజన్నా త్వరగా వస్తాడేమో అని చూస్తే ... అబ్బే! మధు ఏం మారలేదు!" స్నేహితుడు కమ్, కొలీగ్ గోవిందరావు సమయం చూసి పొడిచాడు.

ఎవరేమనుకున్నా సరోజ నవ్వింది. ఇహ బాధలేదు. అనుకుని తలొంచుకుని తన పనిలో పడ్డాడు.

రోజూ ఆలస్యంగా రావడం... సరోజ వంక చూడడం ఆమె నవ్వడం... గుండెలనిండా గాలి పీల్చుకుని సీట్‌లో కూలబడడం. ఇలా కొన్నాళ్ళు గడిచింది.




ఒకరోజు మధు వచ్చేసరికి... సరోజ సీట్లో కనపడలేదు. కంగారు పుట్టింది. హడావిడిగా లోపలికి పరిగెత్తుకొచ్చి... బెంచీకి కొట్టుకుని సీట్లో పడ్డాడు.

"ఊరు ముందుకి వచ్చాక గూని పరుగులేలనోయ్! ఇప్పటికే ఇరవై నిమిషాలు లేటు. వస్తూనే దెబ్బలు తగిలించుకోకుండా రాలేవా?" అన్నాడు గోవిందరావు.

చెమటలు తుడుచుకుంటూ–

"సరోజ రాలేదా?..." అన్నాడు మేనేజర్ రాలేదా అని అడగబోయి కంగారులో మధు.

"ఆహా! గట్టివాడివే... సరోజ అంతటి స్ట్రిక్ట్ మనిషి నిన్ను చూసి రోజూ నవ్వుతుందేవిటా అనుకున్నా... నా అనుమానం నిజమైంది. ఏవిటో సంగతి?!..." డిటెక్టివ్ అవతారం ఎత్తాడు గోవిందరావు.




"మీరన్నది ఏం కాదు. మా మధ్య ఒక కోడ్ ఉంది!" అనేసి నాలిక్కరుచుకున్నాడు మధు.

"అబ్బో...కోడ్ భాషలదాకా వచ్చిందంటే తీగపాకం మొదలైందన్నమాట!..." అని తీగ లాగాడు.

"మీరనుకుంటున్న ఆ కోడ్ కాదండీ బాబూ! నేను రాగానే సరోజ నవ్విందంటే మన మ్యానేజర్ రాలేదని... గుండె దడ తగ్గించుకోమని అర్థం!" అన్నాడు.


"అబ్బా! ఛా!... మా ఎవరికీ హింట్ ఇవ్వకుండా నీకొక్కడికే ఇస్తోందంటే ఏవిటీ అర్థం? మేం అంత మరమరాల్లా కనపడుతున్నామా?"

"అయ్యో ఖర్మ! మీరు గుట్టంతా చెప్పందే ఊరుకునేట్టు లేరుగా!" అని మళ్ళీ నాలిక్కరుచుకుని కర్చీఫ్‌తో అద్దుకున్నాడు మధు.

"అద్దీ! ఇప్పుడొచ్చావ్ దారిలోకి! చెప్పు మరి ఆ గుట్టేవిటో విప్పు!" అని డొంక కదిపాడు.

మధు చెప్పడం మొదలెట్టాడు.

"ఆరునెలల వెనక్కి వెళితే... ఓ రోజు నాకు పెళ్లి చూపులని, వెంటనే నన్ను రమ్మని మా నాన్న ఫోన్ చేసి సగం చెప్పి, సగం మింగేసి ఊరుకున్నాడు... పిల్ల ఎవరూ, ఏవిటీ... అనే సంగతి తెలీక నేను ఆ రాత్రంతా సగం నిద్రతో గడిపి తెల్లారి మా ఇంటికి వెళ్ళాను.




అప్పటికే పెళ్లి చూపులకి సగం మంది కార్లలో బయల్దేరారు.... నేను వెళ్ళగానే నన్ను కూడా ఎక్కించుకుని సగం దూరం వెళ్ళాక చెప్పారు. అమ్మాయి పీజీ సగంలోనే ఆపేసిందని. ఎందుకాపిందంటే ఏమో తెలీదు కానీ, నువ్వు డిగ్రీ సగంలో ఆపేసినట్టు వాళ్ళకి చెప్పలేదు. నువ్వూ చెప్పకు. సగం పీజీ కంటే సగం డిగ్రీ తక్కువని అమ్మాయి దృష్టిలో లోకువైపోతావు!" అని నాన్న నా బుర్ర తినేశాడు.

తీరా పెళ్లి చూపులకు వెళ్లి కూర్చుంటే ... అమ్మాయి అదోలా మొహం పెట్టింది.

మాట్లాడటానికి పెరట్లోకి పిలిచింది.

అప్పుడు తెలిసిందేవంటే... ఆవిడ సగం దిగులుక్కారణం వాళ్ళ బావట... వాళ్లిద్దరూ ప్రేమించుకున్నారుట! వాళ్ళ మధ్య తలెత్తిన కుటుంబ కలహాల వల్ల సగం మంది వీళ్ళ పెళ్లికి ఒప్పుకోలేదుట. మిగతా సగం మంది ఒప్పించే ప్రయత్నాల్లో ఉన్నారుట. కాబట్టి అమ్మాయి నాకు నచ్చలేదని చెప్పి... వచ్చిన దారినే వెళ్ళిపొమ్మంది.

చేసేదిలేక సగం మందిని పిలిచి... చెవిలో చెప్పాను. అంతే! మిగతా సగం మందికీ చెప్పి వాళ్లంతా కలిసి నన్ను సగం ఊరిదాకా తరిమి కొట్టారు!"

"ఆ సగం మందికీ నువ్వేం చెప్పావ్? సగం సగం కాకుండా సాంతం చెప్పు!" అన్నాడు ఉత్సుకత ఆపుకోలేని సగం కోటు శాంతారాం.

"ఏం లేదు! నాకు సగమే కనపడుతుందని చెప్పా!"

"సగమే అంటే...?"

"నాకు రేచీకటని చెప్పేసరికి ఆ పెళ్లి అలా తప్పిపోయింది. మరో అమ్మాయితో నా పెళ్లయింది. అనుకోకుండా ఈ ఆఫీస్‌కి రావడం, సరోజ ఇక్కడే పనిచేస్తుండడం వలన నా సగం సమస్యలు తీరినట్లైంది!" అన్నాడు నీళ్ల బాటిల్ సగం ఖాళీ చేస్తూ.

"సమస్య ఎలా తీరిందీ?" అన్నాడు సగం నోరు తెరిచి.

"ఏం లేదు! నేను ఆఫీసుకి రాగానే సరోజ నవ్వితే మేనేజర్ ఇంకా రానట్టు! నవ్వకపోతే వచ్చేసి నా కొంప ముంచేసినట్టు!! అప్పటికప్పుడు కడుపో కాలో నొప్పని సగమన్నా నటించే అవకాశం వుంటుందిగా మరి!"


"ఈ రహస్య ఒప్పందానికి సరోజ ఒప్పుకున్న కారణం అదా! నువ్వు ఆ పెళ్లి తప్పించినందుకు కృతజ్ఞత అన్నమాట!..." అన్నాడు కొలీగ్ విషయం పూర్తిగా అర్థమయ్యాక.

మర్నాడు ఆఫీసుకి లేటుగా రొప్పుకుంటూ

## ఈ నెల 'దినం'

### మార్చి,8- నేషనల్ నో స్మోకింగ్ డే





వచ్చిన మధుని చూసి నవ్వింది సరోజ.

మామూలుగా కాకుండా పడీ పడీ నవ్వింది. అంటే మ్యానేజర్ ఈ రోజు లీవన్న మాట.

హుర్రే!...అన్నీ మంచి శకునములే... అని పాడుకుంటూ లోపలికొచ్చిన మధువంక ధుమధుమగా చూస్తున్న మ్యానేజర్ కనబడ్డాడు.

బిక్కచచ్చిపోయి చూస్తున్న మధుకేసి ఓసారి తేరిపారచూసి పగలబడి నవ్వాడు మ్యానేజర్.

సగం సరోజ నవ్వుకే అయోమయంగా ఉంటే ఈయన కూడా ఏంటబ్బా అనుకుంటూ స్టాఫ్ వంక చూస్తే వాళ్ళూ నోటికి సగం చెయ్యి అడ్డుపెట్టుకుని నవ్వుకుంటున్నారు.

సగం తల వంచుకుని తనవైపు చూసుకున్నాడు మధు. 'కెవ్వ్'మని అరిచి సోఫా వెనక నక్కి సగం తలపైకెత్తి చూసాడు.


"సగం బట్టలు వేసుకుని వచ్చాసారే...ఎంత పిలిచినా పట్టించుకోకుండా!" అంటూ మధు భార్య అతని చొక్కా తీసుకొచ్చి ఇచ్చింది.

"భలేవాడివయ్యా మధూ! మనకున్న సమయాన్ని సరిగ్గా విభజించుకుంటే సగం సమస్యలు తీరుతాయి. ఇకమీదట ఆఫీస్‌కి ఆలస్యంగా వస్తే సగం జీతం కోసి సగమే ఇస్తాను జాగ్రత్త!" అన్నాడు మ్యానేజర్.

అప్పటినుంచి మధు అలారం పెట్టుకుని లేచిమరీ ప్రతి పనిలో సమయపాలన పాటిస్తూ ఆఫీసుకి త్వరగా రావడం మొదలుపెట్టాడు.

"సరోజగారూ! మీకు రోజూ నవ్వే పని తప్పిందనుకుంటాను!" అన్నాడు శాంతారాం.

"ఏం తగ్గిందండీ బాబూ...ఆయన హడావిడిగా బట్టలు సగమే వేసుకొస్తే, నన్ను నవ్వి కాస్త గుర్తుచేయమని చెప్పారు!" అంది సరోజ చొక్కామీద బనీను తొడొక్కుని హడావిడిగా లోపలికివచ్చిన మధువంక చూసి పగలబడి నవ్వుతూ..



శ్రీ దండెంరాజు ఫౌండేషన్
సౌజన్యంతో
'అమ్మాయే నవ్వితే...'
అంశంతో నిర్వహించిన కథల పోటీలో
బహుమతి పొందిన కథ

# నీవుంటే వేరే వంటెందుకూ...!



కోనే నాగ వెంకట ఆంజనేయులు
9290660220

హాల్లో రుక్మిణి టీవీ సీరియల్లో మునిగి ఉంటే వంటింట్లో మాధవ్ సీరియస్‌గా బెండకాయలు తరిగి గిన్నెలోని నీళ్లలో తేలుస్తున్నాడు.


"ఏంటా తరగడం?" రుసరుసలాడింది రుక్మిణి బ్రేక్ దర్శనంలో వంటగదిలోకి వచ్చి.

బెండకాయలు ముక్కలుగా తరుగుతున్న మాధవ్ ఉలిక్కిపడి తన చిటికెన వేలు కూడా తరిగేసుకున్నాడు.

"ఇదేంటి? ఈ ఎర్ర బెండకాయ ఎక్కడి నుంచి వచ్చింది!?" అనుమానంగా అడిగింది రుక్మిణి.

"అది ఎర్ర బెండకాయా కాదు ఎర్ర దొండకాయా కాదు... నా వేలే!!" బెంబేలు పడుతూ మసిగుడ్డతో రక్తం తుడుచుకుని మళ్లీ బెండకాయలు తరగడం మొదలు పెట్టేడు మాధవ్.

"మహానుభావా! బెండకాయ పులుసుకి కాయలు గజాల్లో కాదు... అంగుళాల్లో తరగాలి. ఇదిగో స్కేలు!" అంటూ చిన్న చెక్క స్కేలు అందించి అతని తెగిన వేలు గురించి పట్టించు





కోకుండా మళ్ళీ టీవీ దగ్గరికి వెళ్లిపోయింది రుక్మిణి.

వాళ్ళకి పెళ్ళయి మూడు నెలలే అయింది... అమ్మా నాన్న చూసిన సంబంధాల్లో... అందంగా ఉందని... కట్నం కూడా ఆశించని ఆదర్శం ప్రదర్శించి రుక్మిణి మెడలో మూడు ముళ్లేసి తిన్నగా తను జాబ్ చేస్తున్న ఊరికి కాపురానికి తీసుకు వచ్చేశాడు మాధవ్ మూడు నిద్దర్ల తరువాత.

"ఏమండీ" అని పిలవబోయిన రుక్మిణితో... 'అండీ'... 'గుండీ' వద్దు!... 'నువ్వే' ముద్దు అలాగే పిలు అని చెప్పేడు మాధవ్ పెళ్ళైన మరునాడే.

"అలాగేలేరా!" అంటూ 'రా' కూడా కొట్టింది రుక్మిణి నవ్వుతూ.

పెళ్లిలో బుద్ధిగా తలవంచుకుని మెడలో తాళి కట్టించుకున్న రుక్మిణి – రెండు నెలలు తిరక్కుండానే మాధవ్‌తో యింటి పనులన్నీ చేయిస్తోంది.

బజారు నుండి పచారీ సరుకులు తెప్పించడంతో పాటు వంట పనులు కూడా అతనితోనే చేయిస్తోంది. ముందు సరదాగా అనిపించినా రాను రాను ఆ పనులన్నీ కష్టంగా తోచసాగేయి మాధవ్‌కి.

ఓ రోజు బంగాళా దుంపల వేపుడు మాడ్చేస్తే... "ఒకరిద్దర్ని చంపకపోతే డాక్టర్ కాడని కదా సామెత... అలాగే ఒకటి రెండు కూరలు తగలేస్తేనే గానీ ఓ గొప్ప వంటవాడు తయారు కాడనేది కొత్త సామెత. మరేం పరవా లేదులే!" అని ఓదార్చింది రుక్మిణి.

మరో రోజు పాలు తోడు వెయ్యమని చెబితే పాల గిన్నె పెరుగు గిన్నె పక్క పక్కన పెట్టుకుని ఏం చెయ్యాలో తోచక కాసేపు ఆలోచించి పాల గిన్నె లోంచి ఓ చెంచా పాలు తీసుకుని పెరుగు గిన్నెలో వేసి కలిపి 'హమ్మయ్యా' అనుకుంటుంటే – రుక్మిణి వచ్చి పాలు తోడువేయు విధంపై క్లాసు తీసుకుంది.

"డిపార్టుమెంటల్ స్టోర్‌కి వెళ్లి ఈ పచారీ సరుకులు తీసుకురా మాధవ్!" అని ఓ చీటి చేతిలో పెట్టింది... ఆ రోజు అతను ఆఫీస్ నుండి యింటికి రాగానే.

నోరుమూసుకుని చిరాగ్గా చీటి అందుకుని రుసరుసా వెళ్లి అరగంట తరువాత చీటీలో ఉన్న సరుకులు తీసుకు వచ్చాడు మాధవ్ నీరసించిపోయి.

అతను తీసుకువచ్చిన సరుకులు చీటీతో సరి చూసుకుని ముఖం చిట్లించింది రుక్మిణి.

"నేను ఉప్మా రవ్వ రాస్తే ఇడ్లీ రవ్వ తెచ్చావు. కందిపప్పు రాస్తే శనగ పప్పు తెచ్చావు. మైదా తీసుకురమ్మంటే బేకింగ్ పౌడర్ తెచ్చావు!" నెత్తి బాదుకుంది రుక్మిణి.


"వీటన్నిటికీ తేడా తెలుసుకోవడం నాకు తెలియడం లేదు రుక్కూ..." సంజాయిషీ యిచ్చుకున్నాడు మాధవ్. పైగా... "యివన్నీ నువ్వే తెచ్చుకోవచ్చుగా!" అని వక్కాణించాడు కూడా బెదురుతూనే.

"అంటే... బజారు పనులు కూడా నేనే చెయ్యాలా?" అడిగింది రుక్మిణి

"అంటే... నువ్వయితే అన్నీ సరిగ్గా చూసుకుని తెస్తావు కదా అని..." నసిగేడు మాధవ్.

దానికి జవాబు దాటేసి – ఉప్మా రవ్వకీ– ఇడ్లీ రవ్వకీ, కంది పప్పుకీ–శనగ పప్పుకీ, మైదాకీ–బేకింగ్ పౌడర్ కీ యిలా ఒకేలా ఉండే సరుకుల మధ్య తేడా ఎలా తెలుసుకోవాలో విడమరిచి అరటిపండు ఒలిచి నోట్లో పెట్టింది రుక్మిణి.



'పెళ్లి చూపుల్లో బేల చూపుల నిన్ను చూసి అమాయకురాలివను కున్నాను గానీ యింత గుండెలు తీసిన బంటువనుకోలేదు తల్లోయ్. ఇంటి పనంతా నా మీద తోసేసి నువ్వు టీవీ సీరియల్స్ చూస్తూ కూర్చుంటావన్న మాట' చప్పుడు బయటికి రాకుండా నోట్లోనే పటపటా పళ్ళు కొరుక్కున్నాడు మాధవ్.


రెండు నెలలు తిరిగేసరికి పాలు తోడు వేయడం దగ్గర నుంచీ వంకాయ బండ పచ్చడి తయారు చేయడం వరకూ అన్నీ నేర్చేసు కున్నాడు మాధవ్.

✦✦✦

ఆ రోజు అలసిపోయి ఆఫీస్ నుంచి వచ్చి బట్టలు మార్చుకుని లుంగీ లోకి దూరి పోయి చపాతీలు ఒత్తడానికి వంటగదిలోకి దూసుకు పోబోయిన మాధవ్ ని లుంగీ పట్టుకుని ఆపి సోఫాలో కూలేసింది రుక్మిణి.

"ఇదేమిటి? అవతల టిఫిన్ తయారు..."

"అది పక్కన పెట్టి... నేను చెప్పేది విను ముందు. నీకు ఆఫీస్ పని తప్ప మరే పనీ చేతకాదనీ, సిటీలో అద్దె గదిలో ఉంటూ... హోటల్లో భోజనాలు చేస్తూ అవి సరిపడక ఆరోగ్యం పాడుచేసుకుంటున్నావని... బాధ పడ్డారు అత్తయ్యగారు. అందుకనే– నేను మా పుట్టింటికి ఏ శుభకార్యాలకో, కాన్పులకో వెళితే నువ్వు మళ్లీ బయట భోజనాలు చేసి ఆరోగ్యం పాడు చేసుకోకూడదనే నీకు బయటి పనులూ, వంటపనులూ నేర్పించాను. అంతే గానీ నీతో సేవలు చేయించుకుని నేను సుఖ పడిపోదామనే ఉద్దేశంతో కాదు మాధవ్!" గోముగా చెప్పిన రుక్మిణి మాటలు మాధవ్ కళ్ళు మెరిపించాయి.




నిజమే! రుక్మిణి పుట్టింటికి వెళితే తాను మళ్లీ హోటల్స్ బారిన పడక తప్పదు. అనారోగ్యం 'కొని' తెచ్చుకోకా తప్పదు. ఇప్పుడు తను అన్ని పనులూ నేర్చేసుకున్నాడు కాబట్టి యికపై ఆ బాధలేమీ ఉండవు.

భార్య మనసు అర్థమైన మాధవ్ మనసు ఆర్ద్రమైంది.

టక్కున ఆమెను అక్కున చేర్చుకున్నాడు.

"ఇవాళ్టి నుంచీ నీకు ఏ పనీ చెప్పను. అన్నీ నేనే చూసుకుంటాను, చేసుకుంటాను. నేను లేనప్పుడు మాత్రం బయట తిండి తిన కుండా యింట్లోనే వంట చేసుకుని తిను. అది చాలు. నీ ఆరోగ్యం నాకు ముద్దు. నీ వంటే నాకిష్టం!" చెప్పింది మురిపెంగా.

"నా వంటేనా యిష్టం?... నేను కాదా?" బుంగమూతి పెట్టేడు మాధవ్.

"మహానుభావా! నీ వంటే అంటే నీవు అంటే అని!!" సంధి విడదీసింది రుక్మిణి.

వంటగది లోకి వెళ్లి ఓ ప్లేటులో అరిసెలూ, సున్నుండలూ, జంతికలూ పెట్టి మాధవ్ చేతికి అందించింది.

"ఇవెక్కడివీ?... వెనకింటి పరంధామం అన్నయ్య గారు యిచ్చేరా?" అని అడిగేడు.

"వెనకింటి పరంధామం కాదూ పక్కింటి పంకజం కాదు... నేనే చేశా! ఇవాళ్టి నుంచీ వంట గది నాదే అని చెప్పేనుగా..." అంది రుక్మిణి.


ఓ అరిసె ముక్క కొరుకుతూ–

"రుక్కూ యివి ఎలా చెయ్యాలో... నాకూ నేర్పించవూ..." అన్నాడు గోముగా.

వెన్నెల్లా హాయిగా నవ్వింది రుక్మిణి.

పరవశంగా చూస్తున్న మాధవ్‌కి... అమ్మాయి నవ్వితేనే యింట్లో తేనె కురుస్తుం దనీ, ఆ యిల్లు నందనవనం అవుతుందని మరోసారి అర్థమయింది.

ప్లేట్లోంచి సున్నుండ అందుకుని తను సగం కొరికి... మిగతా సగం రుక్మిణి నోటికి అందించాడు ప్రేమగా.



సౌజన్యంతో
'అమ్మాయే నవ్వితే...'
అంశంతో నిర్వహించిన కథల పోటీలో
బహుమతి పొందిన కథ

## అమ్మాయే నవ్వితే



నామని సుజనాదేవి,
7799305575

**"ఈసారి కూడా నచ్చలేదు... తొక్క తోలు... అంటే తోలు తీసేస్తా వెధవ!"**

**"అది కాదే బామ్మా!... నేను చెప్పేది కొంచెం విను!"**

**"నేను వినను. ముడ్డి కిందికి ముప్పై వచ్చాయి. ఇంకా పెళ్లి పెటాకులు లేకుండా ఇలాగే ఉంటే... ముదిరిన బెండకాయలా ఎందుకూ పనికిరాకుండా పోతావురా అంట్ల వెధవ!"**

**"అబ్బా! నీ 'వెధవ' తిట్ల దండకం ఆపవే!"**

"ఇది ఆపేది కాదు రా బ్రహ్మచారి వెధవ!... నీ పెళ్లయ్యాకనే ఇది ఆపుతానని శపథం చేశానురా తింగరి వెధవ!"

"వెధవతో రామకోటిలా రాసేస్తావా ఏంటే?..."

"చెంపలేసుకుని బయల్దేరరా పెళ్ళికానెధవ!... అక్కడ వర్జ్యం వచ్చేస్తోంది!"

✦✦✦

"బామ్మా! అమ్మాయి కుంటుతూ నడుస్తోందేంటే?..."

"లక్షణంగా సిగ్గుపడుతూ నడుస్తే నీకలా కనబడుతోందా ఎబ్రాసెధవ!"

"అబ్బా! అమ్మాయికి మెల్లకన్ను కూడా ఉన్నట్లుందే!"

"మెల్లకన్నుంటే అదృష్టంరా తెలివితక్కువ వెధవ!"

"ఆ కళ్ళు తిప్పటాలు, వంకరగా నవ్వటాలు, చెక్కిలిగింతలు పెట్టినట్లుగా మెలికలు తిరిగి పోవటాలు, ఏమైనా అడిగితే చేయి చెవి దగ్గర పెట్టి వినడాలు, కర్ణ కఠోరంగా పాడటాలు



చూస్తే, పిల్లకి చెవుడుతోపాటు, పిచ్చి కూడా ఉందేమోనే!"

"నీ తెలివి తగలడ!... ఈ కాలం పిల్లలకు లేని సిగ్గు, అణకువ అవి! పచ్చకామెర్ల వాడికి లోకమంతా పచ్చగా కనపడ్డట్టు... నచ్చలేదని చెప్పాలని కారణాలు వెదుకుతున్నావా? పీనాసి వెధవ!"

"పె..పె ..పెళ్ళికాని ప్రసాదూ! నేను మీ... మీతో... పర్సనల్గా మా... మా... మాట్లాడ వచ్చా?..." అమ్మాయి నత్తి నత్తిగా మాట్లా డుతూ అడగ్గానే... గుసగుసలాడుతున్న బామ్మ, ప్రసాద్ ఇద్దరు ఉలిక్కిపడ్డారు.


"అక్కడ తింగరి వేషాలు వేసి, నచ్చలేదని చెబితే కాళ్ళు విరగగ్గొడతా పిచ్చి వెధవ!"

✦✦✦

"ఏవండీ! మరి నేను మరో అమ్మాయిని ప్రేమించాను. మా బామ్మ బలవంతంపై వచ్చాను... నేను నచ్చలేదని చెబితే మా బామ్మ నా తాటతీస్తుంది. అందుకే మీరు నచ్చలేదని చెప్పేసి నన్ను ఆదుకోరూ! ప్లీజ్!" సూటిగా అడిగేసిన పెళ్లి కొడుకును చూసి...

"రియల్లీ థాంక్యూ సో మచ్ అండి! నాది అదే ప్రాబ్లం! నేనూ మరొకరిని గాఢంగా ప్రేమిస్తున్నాను!"

"రియల్!?... వాటే కో ఇన్సిడెంట్! అసలే నేను ప్రేమించిన అమ్మాయికి మాటిచ్చాను, జీవితాంతం వాళ్ళ తల్లిదండ్రులను కూడా నా సొంత తల్లిదండ్రుల్లాగా చూసుకుంటానని.




ఎందుకంటే అబ్బాయిలా, అమ్మాయికి కూడా అమ్మా నాన్నలపై బాధ్యత ఉంటుంది కదండీ!"

"వావ్! వండర్ఫుల్!... రియల్లీ గ్రేట్. ఇంతకీ మీరు ప్రేమించిన అమ్మాయి పేరు చెప్ప లేదు?"

"లక్ష్మీ వైష్ణవి!"

"అవునా?!... మీరు ఆవిడని 'వైశూ!' అని పిలుస్తారా?"

"అవును! మీకెలా తెలుసు?"

"ఎందుకంటే ఆ ఫేస్బుక్ ఫ్రెండ్ అయిన వైశూని నేనే కాబట్టి!"

"నిజంగానా!... మీ... నీ బాయ్ ఫ్రెండ్ పేరు?"

"వెంకట శ్రీనివాస లక్ష్మీ వరప్రసాద్!"


"అవునూ, మీరు నత్తి, చెవుడు, పిచ్చి ఉన్నట్లు ప్రవర్తించారు?"


"ఏం చేయను?... సంబంధం తప్పిపోవా లంటే, తప్పలేదు. అయినా మీ బామ్మ మెచ్చు కునేసరికి మీతో మాట్లాడడం తప్పలేదు మరి!"

"మీ నవ్వులో ఇన్ని అర్థాలు ఉన్నాయని నాకు తెలీదు. అయితే మరి అమ్మాయి నవ్వితే, నచ్చలేదని చెప్పేయమంటారా?"

"చెప్పండి! మీ బామ్మకి, మీరు, నన్ను ఇలా చెప్పమని చెబితే చాలు! మీ తాటతీస్తుంది 'వెధవ' అని!"

"ఫేస్బుక్లో అసలు ఫోటోలు ఇద్దరం పెట్టక పోవడంతో వచ్చిన చిక్కు ఇదంతా! మనిషి పై రూపం కాకుండా... మనసు చూసి ప్రేమించిన మనది అసలైన ప్రేమ!" గుడిలోని జేగంటలు శుభమని మ్రోగాయి.








కార్టూనిస్టు శ్రీమతి పద్మ

# ఫన్ ప్రశ్నలకు-

ప్రముఖ హాస్య నటులు **సుదర్శనమ్**

# పంచ్ సమాధానాలు

*Cartoons: Sangram*

✦ ఉమెన్స్ డే సందర్భంగా నాలుగు అస్త్రాలు సంధించండి?

**అస్త్రాలే కదా అని సంధిస్తే... ఆనక, అన్న వస్త్రాలు ఉండవు... ఇంట్లో!!**






✦ మీకు ఏ రకం పాత్రలంటే ఇష్టం?

**ఇష్టాఇష్టాలు నా చేతుల్లో ఉండవు... కేవలం 'పాత్రలు' తప్ప! ఏవి ఇ(వ)స్తే అవే!!**



✦ మీరు బైట ఎప్పుడూ నవ్వుతూనే కనిపిస్తుంటారు...ఇంట్లో ఆ ఛాన్స్ లేకనా?

**అవేనండీ... ఇంట్లో నవ్వించటంలో బిజీ కదా... నవ్వే ఛాన్స్ ఉండదు!**




✦ మీరు రాజకీయాలవైపు అడుగిడితే సమాజం బాగుపడుతుందేమో?

**పెంటలో కాలెడితే మన కాలే కంపు కొడుతుంది...! పెంట... పంట అవదు!!**




✦ మీలో ఉన్న మంచి గుణం ఒకటీ... చెడుగుణం ఒకటీ (అబద్ధంఆడకుండా) చెప్పండి.

**ఏది అడిగినా చెప్పేస్తా... అది మంచి గుణం! అబద్ధం ఆడనిదే ఏదీ చెప్పలేను... ఇది చెడుగుణం!**


✦ లలిత జ్యూయలరి కిరణ్ గారికీ మీకు ఉన్న బంధుత్వం ఏంటో?

**కేశరహిత బంధం... వెంట్రుకలు ఎవరికీ ఊరికే రావు!!**



✦ విత్తుముందా? చెట్టు ముందా? ఒక్కముక్కలో చెప్పండీ?

**'నేల'ముందు!**



✦ గిన్నీస్ బుక్‌లో మీ పేరుంటే ఎలా ఫీల్ అవుతారూ?

**'ఫన్నీస్'బుక్‌లో లేనందుకు ఫీలౌతా!**





✦ పెద్దింటికీ చిన్నింటికీ తేడా చెప్పండి.
**పెద్దావిడకి 'చిన్న' ఇల్లు...**
**చిన్నావిడకి 'పెద్ద' ఇల్లు... అదీ తేడా!**


✦ పెళ్ళిళ్ళపేరయ్య వద్ద మీ ఫొటో ఉందేవిటీ?
**కొంపదీసి మీకు చూపించాడా ఏవిఁటీ?!**







✦ నవ్వులకి సృష్టికర్తలమైన మాకు లేని క్రేజు...నవ్వులను పండించే మీకెందుకంత క్రేజూ?
**పండించే వాడే(రైతే) రాజు...**
**అందుకే అంత క్రేజు!!**

✦ లేడీస్ ఫస్ట్ అంటారు... వెనుక మీరు చేసే పనులు తెలియకుండా ఉండటానికా?
**'ఫాలో'**
**అవుతున్నామని**
**తెలియకుండా**
**ఉండటానికి!**
**అయినా**
**నేను వెనుక**
**పన్లేమీ**
**చేయను!!**






✦ బుగ్గలమీద సొట్టలు పడితే అదృష్టం అంటారు...మీకు పడుతున్నాయా?
**సొట్టల శాస్త్రం,**
**సొల్లు శాస్త్రం ఇవన్నీ**
**నా దగ్గర చెప్పకండి...**
**అవి చూసి పడితేనే,**
**ఉన్నది కాస్తా పోయింది...**
**అదృష్టం!!**



✦ పొగతాగడం ఆరోగ్యానికి హానికరం... మద్యం సేవించి వాహనం నడపడం ప్రమాదకరం... అంటూనే వాటిని ప్రోత్సాహించే ప్రభుత్వాలని ఏమనాలీ?
**మీరు ఆ ప్రోత్సాహానికి**
**ఉత్సాహ పడిపోతే ఎలా?...**
**కాస్త నిభాయించుకోండి!**




# NCCF (నార్త్ కోస్టల్ ఆంధ్ర కార్టూనిస్టుల ఫోరమ్)
## కార్టూన్ పోటీ ఫలితాలు


ఉత్తరాంధ్ర జిల్లాల, మరియు ఒరిస్సా ప్రాంతాల్లో నివసిస్తున్న తెలుగు కార్టూనిస్టులు కలిసి ఏర్పాటు చేసుకున్న **NCCF (నార్త్ కోస్టల్ ఆంధ్ర కార్టూనిస్టుల ఫోరమ్),** విశాఖపట్నం వారు శోభకృత్ ఉగాది సందర్భంగా జాతీయ స్థాయిలో తెలుగు కార్టూన్ల పోటీ నిర్వహించారు. **అత్యుత్తమమైన ఐదు కార్టూన్లకు 1000 రూపాయలు, ఉత్తమమైన ఐదు కార్టూన్లకు 500 రూపాయలు** చొప్పున బహుమతులు ఇవ్వడం జరిగింది.


ఈ పోటీలో పాల్గొన్న కార్టూనిస్టులకు అభినందనలు, విజేతలకు శుభాకాంక్షలు,

ఈ పోటీలను కార్టూనిస్టులు శ్రీయుతులు పి.వి.రామశర్మ, లాల్, టి.ఆర్.బాబు సమన్వయం చేసారు. **-ఎడిటర్**


### 1000 రూపాయలు బహుమతి పొందిన కార్టూన్లు(5)














## 500 రూపాయలలు బహుమతి పొందిన కార్టూన్లు (5)







**బహుమతి ప్రదానోత్సవం**

**మార్చి, 19న**

**విజయవాడ బుక్ ఫెస్టివల్ సొసైటీ,**

**సమావేశం మందిరంలో**

**సాయంకాలం 6 గంటలకు**

**జరుగుతుంది.**

**అందరూ ఆహ్వానితులే!**

**సృష్టిలో నవ్వే లక్షణం ఒక్క మనిషికే ఉంది!... దాన్నలా మరుగున పడేయకండి!**

**ఆ 'సవాలక్ష' కారణాలని మరుగున పడేయడానికి హాస్యానందం చందాదారులుగా చేరండి.**

**సంవత్సర చందా- రూ 300/-లు ✦ రెండేళ్ళ చందా- రూ 500/-లు ✦ జీవితచందా- రూ. 5000/-లు**

సౌజన్యంతో
'అమ్మాయే నవ్వితే...'
అంశంతో నిర్వహించిన కథల పోటీలో
బహుమతి పొందిన కథ

# అమ్మాయి నవ్వింది!



పి.వి. రామశర్మ,
9490244344

**తన మొబైల్‌లో వాట్సాప్ మెసేజీల్ని చూసుకుంటూ... బిజీగా ఉన్న సుందర్ బస్సొస్తోందో లేదోనని ఓసారి తలపైకెత్తి బస్ వచ్చే రోడ్ వైపు చూసి మళ్ళీ మొబైల్లోకి బుర్ర దూర్చబోతూ... ఎవరో తనని చూస్తున్నట్టనిపించి అటువేపు చూశాడు.**

**ఆ బస్టాప్‌లో నిలబడ్డ ఒక అమ్మాయి తననే చూస్తోంది. తను చూడగానే తల తిప్పేసుకుంది... చిన్న చిరునవ్వుతో!**

'ఏంటీ ఈ అమ్మాయి!?...' అనుకుంటూ మళ్ళీ మొబైల్లో బుర్ర పెట్టేశాడు... ఓ వైపు ఆ ఆమ్మాయి ఎందుకు నన్ను చూసి నవ్వింది అని ఆలోచిస్తూనే! అదే సమయానికి సుందరానికి పక్కనున్న పంకజ్ కూడా అదే డైలమాలో పడ్డాడు.

అతడూ సుందర్‌లానే మొబైల్ చూస్కుంటూ మధ్యలో ఎందుకో తలెత్తి చూసినప్పుడు ఆ అమ్మాయి తనవేపు చూడ్డం గమనించాడు. ఆ అమ్మాయి పెదాలపై నవ్వు బిగపట్టుకున్నట్టు అనిపించింది. తానూ నవ్వబోయి... ఆ అమ్మాయి ఏమనుకుంటుందో అని ఆగిపోయాడు.

తన పక్కనున్న స్నేహితుడు సందీప్‌తో అన్నాడు గుసగుసగా–

"ఆ అమ్మాయి ఎందుకో నన్ను చూసి నవ్వుతోందిరా!" అని.

"అవున్రా! నేనూ చూశాను. నన్ను చూసి కూడా నవ్వినట్టనిపించింది!" అన్నాడు మొబైల్‌లోంచి తలపైకెత్తకుండానే, ఓరకంట ఆ అమ్మాయిని చూసీ చూడనట్టు చూస్తూ.

ఇంక అక్కణ్ణుంచీ ఆ అబ్బాయిలు ముగ్గురూ మొబైల్ చూస్తున్నట్టే నటిస్తూ, మధ్య మధ్య ఆ అమ్మాయిని ఓరకంట గమనించసాగారు.



ఆ అమ్మాయితో పాటు ఆమె పక్కన కాస్త దూరంగా నిలబడ్డ ఇతర అమ్మాయిలు... మిగతా పెద్దా, చిన్నా కూడా ఎవరి మొబైల్‌లో వాళ్ళు బిజీగా ఉండి పరిసరాలని గమనించడం లేదు.


ఈ లోగా ఒకమ్మాయి ఎక్కాల్సిన బస్ వచ్చి, ఆ అమ్మాయి మొబైల్‌లోంచి తల పైకెత్తి చూసే లోగానే వెళ్లిపోయింది.

ఉసూరుమని, పక్కనున్న స్నేహితురాల్ని అడిగింది– "సుప్పీ!... మనం బస్ మిస్సయి పోయామే, నువ్వూ చూళ్ళేదా?" అని.

"సారీనే! నేను నీలానే మొబైల్ చూస్తూండి పోయాను. ఇలా చూసేసరికి అలా తుర్రుమని లాగించేశాడు." అని సింపుల్‌గా సారీ చెప్పేసింది, సుప్పీ అనబడే సుప్రియ, తన టీషర్ట్ సవరించుకుంటూ.

సుప్రియకి అసలు చాలా కోపంగాఉంది.

ఆ ముగ్గురబ్బాయిలు ఇంకో అమ్మాయిని దొంగచూపులు చూస్తుండడం... వాళ్ళలో వాళ్ళు ఆ అమ్మాయి తమను చూసి ఎందుకు నవ్విందా అని గుసగుసలాడ్డం గమనిస్తూనే ఉంది. తను చాలరోజులై ఈ బస్ స్టాప్‌లోనే బస్ ఎక్కుతూ ఉంటుంది. ఒక్కనాడన్నా, ఒక్కడంటే ఒక్కడూ తనని గమనించడం లేదు. ఎప్పుడూ తలదించుకుని మొబైల్స్ చూస్కోవడమే. అసలు తన అక్క ఇలా బస్ స్టాప్ లోనే ఒకతన్తో చూపులు కలిపి, ఆపై మాటలు కలిపి అతన్నే పెళ్లి చేసేసుకుంది, కాణీ కట్నం




ఇవ్వక్కరలేకుండా... తనకీ అలానే ఎవడన్నా సెట్ అవుతాడేమోనని చూస్తే... ఊహూ! ప్రతీ వాడూ చుట్టుపక్కల అమ్మాయిలున్నారన్న ధ్యాసే లేకుండా, మొబైల్లో బుర్రలు దూర్చేయడమే, బుర్రల్లేకుండా అని తిట్టుకుంది. అయినా అక్కటైమ్‌లో ఇంత మొబైల్ పిచ్చి లేదు కనుక, ఒకర్నొకరు చూసుకుంటూ లైన్లేసుకునేవారట! అక్కే చెప్పిందోసారి అనుకుని నిట్టూర్చింది.

ఇంతకీ,ఆ ముగ్గురబ్బాయిలు చూస్తున్న ఆ అమ్మాయి అంతగొప్ప అందగత్తా అనుకుంటూ అటుచూసింది సుప్రియ. ఆ అమ్మాయిని అప్పుడప్పుడు ఆ బస్టాప్‌లో చూస్తూంటుంది. తనంత అందగత్తె కాదుగానీ, బాగానేఉంది. తననొదిలేసి మధ్యలో ఆ అమ్మాయికి వీళ్ళు లైనేయడమేంటీ అనుకుని... తనలోతనే చిన్నగా నవ్వుకుంటున్న ఆ అమ్మాయి దగ్గరకెళ్లి–


"హలో! మీరెవరో తెలీదుగానీ, మీవైపే ఆ అబ్బాయిలు తెగ చూస్తున్నారు... మీరెందుకో మీలో మీరే నవ్వుకుంటున్నారు... అది తమని చూసేననుకుని వాళ్ళు తెగగింజుకు పోతున్నారు. మీకు వాళ్ళలో ఎవరైనా నచ్చారా ఏం? అని చనువుగా ప్రశ్నించింది సుప్రియ.

దానికా ఆ అమ్మాయి పగలబడి నవ్వింది.

ఆ నవ్వుకు ఆ అబ్బాయిలతో పాటు బస్ స్టాప్‌లో మిగతావారూ విచిత్రంగా ఆమెని చూశారు.

అది చూసి, ఆ అమ్మాయి సర్దుకుని–

"సారీ అండీ!... అలాంటిదేం లేదు. నేను ఇవాళ నా మొబైల్ ఇంట్లో మర్చిపోయొచ్చేశాను. లేకపోతే నేనూ చుట్టుపక్కలేం జరుగుతోందో గమనించకుండా రోజూ ఇక్కడున్న అందరిలాగే మొబైల్లో తలదూర్చుకుని ఉండేదాన్నే. ఇవాళ మొబైల్ లేకపోవడంతో ఏం చేయాలో తోచక, అందర్నీ పరిశీలిస్తూంటే, "నేనూ రోజూ ఇలానే... ఎవరితో సంబంధం లేకుండా నా మొబైల్ లోకంలో నేనుంటున్నా నన్న మాట! అన్నది తల్చుకుని నవ్వొచ్చింది. పాపం ఆ అబ్బాయిలు నా నవ్వుచూసి "నన్నే చూసి నవ్వింది" అనుకుంటూ తెగ తబ్బిబ్బై ఉబ్బిపోతున్నారన్నమాట!..." అని మళ్ళీ నవ్వింది. ఆ అమ్మాయి నవ్వుకు తన నవ్వూ జత కలిపింది సుప్రియ.



సౌజన్యంతో
'అమ్మాయే నవ్వితే...'
అంశంతో నిర్వహించిన కథల పోటీలో
బహుమతి పొందిన కథ

# అమ్మాయి నవ్వు



ములుగు లక్ష్మీమైథిలి,
9440088482

**వెన్నెల రెస్టారెంట్‌లో ముగ్గురు ఫ్రెండ్స్ పార్టీ చేసుకోవాలని నిర్ణయించుకున్నారు. అనుకున్నట్లు అందరూ రెస్టారెంట్‌లో చేరి కాలేజీ ముచ్చట్లు మాట్లాడుకుంటున్నారు.**

**"మహేష్! నువ్వు కట్నం లేకుండా పెళ్లి చేసుకున్నావు గ్రేట్ రా!... నీలాంటి యువతవల్ల... వరకట్నం సమస్య నుండి మధ్యతరగతి తల్లిదండ్రులు బయట పడతారు." చెప్పాడు మాధవ్.**


**"నేను కూడా అంతే! కట్నం అడగలేదు కానీ, నా మేనమామకి బాగా ఆస్తులు ఉన్నాయి. అందుకని మరదలితో పెళ్లి అవగానే, ఒక ఫ్లాట్ గిఫ్ట్‌గా ఇచ్చాడు." చెప్పాడు గొప్పగా మాధవ్.**

"అది సరే కానీ గోపి!.. ఇంతకూ నీ పెళ్ళి ఎలా జరిగింది?... పెళ్లి అయ్యాక అమెరికా పంపించ పెళ్లి సంబంధం దొరికితే చేసుకుంటానని చెప్పి... పెళ్లి చేసుకుని ఇక్కడే ఉండిపోయావేంటి?" అడిగారు మిగతా ఇద్దరు స్నేహితులు.

"ఓ... అదా...అదో ఒక పెద్ద కథ!"

"కథ పెద్దది అయినా, క్లుప్తంగా చెప్పు! కథ అంటే ఏదో కమామీషు జరిగే ఉంటుంది. చెప్పు... చెప్పు... గోపి!" అడిగారు మళ్ళీ కోరస్‌గా, కొంటెగా.

"నాకు ఎప్పటినుంచో అమెరికా వెళ్ళాలని కోరిక ఉండేది. నాకు పెళ్ళయితే కట్నం వద్దు అని చెప్పి... అమెరికా పంపించాలని అడగాలని నిర్ణయించుకున్న. అందుకే ఎన్ని పెళ్లి సంబంధాలు వచ్చినా... వారికి 'నన్ను అమెరికా పంపిస్తానంటే పెళ్లి చేసుకుంటాన'ని చెప్పటంతో... ఎవరూ ముందుకు రాలేదు. తర్వాత కొన్నాళ్లకు ఒక సంబంధం వచ్చింది... పెళ్లి చూపులకు వెళ్ళాను. ఆ అమ్మాయి పేరు లంబోదరి... సిగ్గు పడుతూ... నా ఎదురుగా ఉన్న కుర్చీలో కూర్చుంది .



యధాలాపంగా ఆమెను చూసి ఖంగు తిన్నాను.” చెప్పాడు గోపి.

“ఏం జరిగింది? కొంపతీసి పిల్ల బదులు తల్లి వచ్చిందా?” అడిగాడు ఆశ్చర్యంగా మహేష్.

“ఏముంది..! ఆమె పేరుకు తగ్గట్టుగానే చాలా లావుగా ఉంది. పైగా ఈ సంబంధం అందరికీ నచ్చిందనీ... నన్ను అమెరికా పంపించడానికి కూడా ఒప్పుకున్నారు. కానీ నాకు ఈ సంబంధం ఇష్టం లేదని, ఈమెను పెళ్లి చేసుకుని ఫ్లైట్ ఎక్కితే, ఆమె బరువుకి విమానం టేకాఫ్ కూడా కాదని, వాళ్ళకి ఒక నమస్కారం పెట్టి వచ్చాను... అలాగే ఇంకో పెళ్ళి చూపులకు వెళ్ళాను. వాళ్ళు కూడా పెళ్లి అయ్యాక అమెరికా పంపిస్తానని చెప్పారు.” చెపుతూ కాసేపాగాడు గోపి.


“వెరీగుడ్! మంచి ఛాన్స్ మరి పెళ్లి చేసుకో వాల్సింది.” చెప్పాడు మాధవ్.

“ఆగండాగండి! అంతకు ముందు చూసిన అమ్మాయి ఒక్కతే బరువు. ఇక్కడ ఇద్దరి బరువు మోయాలి!”

“ఇద్దరి బరువేమిట్రా!...మరో కొంపతీసి అమెరికాకి అమ్మాయితో పాటు తల్లి కూడా వస్తుందని చెప్పిందా ఏమిటి?... అయితే ఏంటి... మీకు వంట చేసి పెడుతుందిగా.”

“నేను చెప్పిన బరువు పిల్ల తల్లి కాదు, పిల్ల కడుపులో పిల్ల!” చెప్పాడు గోపి.

“అంటే అమ్మాయి సుగుణవతి, రూపవతి




అనుకున్నాం కానీ గర్భవతి అన్నమాట! ఈ సంబంధం కూడా పోయె... నెక్స్ట్ ఏంటి?”

అమ్మా నాన్న, మరో పెళ్లి చూపులకు తీసి కెళ్ళారు.

అక్కడ అమ్మాయి తల్లి– “బాబూ! బాదుషా తింటావా?” అని అడిగింది.

“తింటాను కానీ పెళ్లి తర్వాత యు.యస్‌కి పంపిస్తారా?” అడిగాను.

“కొంచెం ఉప్మా పెసరట్టు తింటారా?” అడి గాడు అమ్మాయి తండ్రి.

“భేషుగ్గా తింటాను... కానీ యు.యస్‌కి పంపిస్తారా?...”

“వేడివేడిగా... అట్లకాడతో వాతలు తింటారా?” ఈసారి అమ్మాయి అడిగింది.

“ఓఁ!... తింటాను!” అని చెప్పాక... ఆ అమ్మాయి చెప్పింది అర్థం అయి నాలిక్కరు చుకుని, అమ్మాయి వైపు చూసాను.

కోపంతో నన్ను చూస్తూ– “షటప్! ముందు బయటికి వెళ్ళండి!” అని గట్టిగా అరిచింది.

ఇంటికి వచ్చాక అమ్మ, నాన్న–

“నీకు ఈ యు.యస్ పిచ్చేమిటిరా! నీకు పిల్లనిచ్చి, పెళ్లి ఖర్చు పెట్టేసరికి వారి పని అయిపోతుంది... మళ్ళీ నిన్ను అమెరికా పంపించాలంటే మాటలా! ఇక నుంచి నువు పెళ్లిచూపులకు వెళ్ళినప్పుడు మాట్లాకుండా కూర్చో! మాట్లాడావంటే మా మీద ఒట్టే!!...” అని గట్టిగా వార్నింగ్ ఇచ్చారు.

అలాగే అని చెప్పి ఒక అమ్మాయిని చూడ టానికి వెళ్ళినప్పుడు నేను తల వంచుకుని కూచున్నా.


“ఒక్కసారి చూడండి!” అని వినిపించింది.

నేను తల ఎత్తకుండా– ‘చూసాను!’ అన్నా. అలా రెండుసార్లు పిలిచేసరికి, ఆ గొంతు విన బడిన వైపు చూసి, వెనక్కి తిరిగి చూడకుండా ఇంటికి వచ్చి పడ్డాను.

“ఏమైందిరా?... ఈసారి కొంపలో దెయ్యమా?”

“కాదురా! మాట్లాడింది అమ్మాయే గానీ ఆమె గొంతు మగవాడి గొంతులా ఖంగు మంటోంది.

తర్వాత పెళ్లి చూపులకు వెళ్ళినప్పుడు అమ్మాయిని చూసాను.



నన్ను అమ్మాయితో ఏమీ మాట్లాడవద్దని చెప్పారు కదా, అందుకని... నా మొబైల్‌లోని వాట్సాప్‌లో... "నేను ఎమ్‌బియే చదివితిని, నాకు యు.యస్ వెళ్ళటం ఇష్టం... నన్ను యు.యస్ పంపిస్తానంటే మిమ్మల్ని పెళ్ళి చేసుకుంటాను!" అని మెసేజ్ చేసి, ఆ అమ్మాయికి చూపించాను.

"ఆ ...తర్వాత ఏమైందిరా?"

"ఏముంది...ఆ అమ్మాయి నేను పెట్టిన మెసేజ్ చూసి పకపకా నవ్వింది.

ఆమె నవ్వుకు నేను పడిపోయాను... ఆ నవ్వులో ఏ మహత్తు ఉందో కానీ ఆమె అందమైన నవ్వు చూసి నన్ను నేను... మరిచిపోయాను.

ఇంతలో "అమ్మాయి నచ్చిందా?" పెళ్లి కూతురి తరపున అడిగారు.

తల అడ్డంగా... నిలువుగా... రకరకాల కోణాల్లో ఊపాడు గోపి. అతనికి పెళ్లి కూతురి నవ్వు మాత్రమే కనిపిస్తోంది...వినిపిస్తోంది.

"ఒరే అడ్డ నిలువు గాడిద!... అమ్మాయి నచ్చిందా? తండ్రి తిట్టు కూడా ఉప్మా పెసరట్టులా అనిపిస్తోంది. ఆమె నవ్వుకు పూర్తిగా పడిపోయాడు.

పెళ్లికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చాడు.

యుఎస్ కు బై బై చెప్పాడు గోపి.

ఇదిరా అమ్మాయే నవ్వితే... నా లైఫ్ మారిపోయిన కహానీ..ఫినిషింగ్ టచ్ ఇచ్చాడు గోపి.

ఫస్ట్ నైట్ తర్వాత వచ్చిన బెస్ట్ మార్నింగ్... బెటరాఫ్‌తో...

"ఏమండీ!... యుఎస్‌కు వెళ్తారా?... కట్నం కింద మిమ్మల్ని ...నాన్న వాళ్ళు పంపిస్తారట... భర్తను చుట్టేసి అడిగింది.


"నీ నవ్వు చూస్తూ ఇక్కడే జాబ్ చేస్తా!... యుఎస్ కెందుకు? ఈ దేశాన్ని వదిలి వెళ్ళను. నా యాభై కేజీల బంగారమా!...


...ఈ ట్వంటీఫోర్ క్యారెట్ నవ్వును చూస్తూ ఇక్కడే ఉంటాను." అంటూ భార్యను దగ్గరకు లాక్కొని భార్య పెదాల మీద చిరునవ్వును దోచేసుకుంటూ... చెప్పాడు గోపి.

మీ ఇంట్లోనూ ఓ నవ్వు వుండే ఉంటుంది కదా!...

నవ్వును మించిన అందం...వావ్ కదా!

# అమ్మాయే నవ్వితే...






శ్రీ దండెంరాజు ఫౌండేషన్ సమాజం • సాహిత్యం • సాహస్యం

సౌజన్యంతో
'అమ్మాయే నవ్వితే...'
అంశంతో నిర్వహించిన కథల పోటీలో
బహుమతి పొందిన కథ

# ఆరని కాష్టాలు-
# ఆగని కష్టాలు



శ్రీనివాసరావు తిరుక్కోవుళ్ళూరు,
9912848738

**ఫంక్షన్ హాల్లోంచి హడావిడిగా బయటికొస్తూ- "ఏమండీ... ఈ రోజు మీ డ్రైవింగ్ దమ్ము ఏంటో చూపించాలి... ఎక్సలేటర్ ఎంత రేజింగ్ ఇస్తారో నాకు తెలియదు... స్పీడో మీటర్ బద్దలైనా గానీ పది నిమిషాల్లో నేను మనింట్లో ఉండి తీరాలి!" హుకుం జారీ చేస్తున్నట్టుగా భర్తతో అంది వెంకటలక్ష్మి.**

స్కూటీ స్టాండ్ తీయబోతున్న వెంగళరావు భార్య వెంకటలక్ష్మి మాటలకి ఒక్కసారిగా గతుక్కుమన్నాడు.

అప్పుడే పొట్టనిండా తిన్నాడేమో భుక్తాయాసంతో రొప్పుతున్నాడు.

భార్య మాటలు మూలిగే నక్కమీద తాటిపండు పడినట్టయ్యింది వెంగళరావు పరిస్థితి.


"పదినిమిషాల్లో పది కిలోమీటర్లు అంటే మాటలా...? నేనేమన్నా హీమాన్నా...? లేక సూపర్ మేన్నా..?! ఎంతలేదన్నా ఇరవై నిమిషాలన్నా పడుతుందేమోనే..." నీరసం నిండిన స్వరంతో వెంగళరావు తన సందేహాన్ని వెలిబుచ్చాడు. అప్పటికే ఊడిపోయిన తన బెల్టుని ప్యాంటుకు పెట్టుకుంటూ.


"కుదరదు గాక కుదరదు! సంపూర్ణేషుబాబు మహేశ్ బాబు అయినా... మహేష్ బాబు నాగబాబయినా మనం పది నిమిషాల్లో ఇంట్లో ఉండాల్సిందే... ఇట్స్ యాన్ ఎమర్జన్సీ!..." అంటూ వెంకటలక్ష్మి భర్తని పక్కకునెట్టి, స్కూటీని తన కంట్రోల్లోకి తీసుకుంది.

"కూర్చోండి!..." అంటూ బండి స్టార్ట్ బటన్ నొక్కి, ఒక్కసారిగా స్పీడందుకుంది.

ఇంకా సరిగ్గా కూర్చొని వెంగళరావు, ఆమె ఇచ్చిన జర్క్ కి ఒక్కసారిగా ఎగిరి కిందపడ్డాడు.

అప్పటికే వెంకటలక్ష్మి స్కూటీ భయంకరమైన వేగంతో ముందుకు దూసుకుపోయింది.






కిందపడ్డ వెంగళరావు మట్టికొట్టుకుపోయిన బట్టల్నీ, మొహాన్నీ దులుపుకుంటూ– "నీ కంగారు కాకులెత్తుకెళ్లా!... నీ దూకుడుతో నా దుంప తెంచావు కదే!... ఇప్పుడేమి కొంపలంటుకు పోతున్నాయి?!" భార్యమీద గట్టిగా అరిచాడు.

వెంకటలక్ష్మి ఆ ఘోర తప్పిదాన్ని కేకలను వెంటనే గుర్తించి, వేగంగా వెనక్కి వచ్చి చిరాగ్గా– "ఈసారైనా గట్టిగా పట్టుకొని తగలడండి..." అంటూ స్కూటీని వెంగళరావు ముందు నిల్పింది.

కిందపడ్డ వెంగళరావుకి కాళ్ళూ, చేతులూ బాగా కొట్టుకుపోయాయి. వెంగళరావు బావురుమంటూ బాధని పొట్టలోనే దాచుకుని, ప్రాణాల్ని అరచేతుల్లో భద్రపర్చుకుని సీట్లో కూర్చున్నాడు.

అంతే! వెంకటలక్ష్మి స్కూటీని ఎనభై కిలో మీటర్ల వేగంతో ముందుకు ఉరికించింది. ఆ వేగానికి వెంగళరావు గజగజా వణికిపోతూ, భయంతో తన రెండు కళ్ళూ మూసేసుకున్నాడు.

అతను కళ్ళు తెరిచేసరికి ఇంటిముందున్నాడు.

వెంకటలక్ష్మి ఒక్క ఉదుటున స్కూటీని ఆపి, వెంగళరావు బండి దిగక్కుండానే, స్కూటీని కుడి వైపుకి పడేస్తూ, మెరుపువేగంతో రెండు అంగల్లో ఇంట్లోకి ఉరికింది.

గభాలున వెళ్లి, టీ.వి. ఆన్ చేసింది... వెను వెంటనే టీవీల్లోంచి 'ఈ కాష్టాలు ఆరేదెన్నడో... ఈ కష్టాలు తీరేదెన్నడో...' అంటూ సీరియల్ టైటిల్ సాంగ్ వస్తోంది.

బయట–వెంగళరావు తన భార్య పడేసిన స్కూటీ కింద నల్లిలా నలిగిపోతూ, వెల్లకిలా పడిపోయిన కప్పలా లేవలేక– "అయ్యో! కుయ్యో!!" మంటూ అరుస్తున్నాడు.

వెంగళరావు ఆర్తనాదాలు వెంకటలక్ష్మి చెవిన పడే ఛాన్స్ అస్సలు లేదు... అతని అరుపులు ఆ టైటిల్‌సాంగ్ హోరులో కలిసిపోయాయి. ఇంకా సీరియల్ మొదలవనందుకు ఒక్కసారిగా ఊపిరి పీల్చుకుంది వెంకటలక్ష్మి.


బయట తన మీదపడ్డ స్కూటీని బల్లిలా వుండే వెంగళరావు బాహుబలిలా ఒక్కసారిగా విజృంభించి, ఎలాగో దాన్ని పక్కకు నెట్టి ప్రాణాలతో బయటపడి... ఆపసోపాలు పడుతూ, మెల్లగా కుంటుకుంటూ, ముక్కుతూ, మూలుగుతూ ఇంట్లోకి అడుగుపెట్టాడు.

వెంకటలక్ష్మి సోఫాలో కూర్చుని కళ్ళనిండా నీళ్లు నింపుకుని వెక్కివెక్కి రోదిస్తుంది. భార్యని అలా చూడగానే వెంగళరావుకి ఆమె మీద ప్రేమ తన్నుకు వచ్చింది.

"వెంకటలక్ష్మీ, నాకు దెబ్బలు తగిలాయలని అంతగా కుమిలిపోవాలా! రెండ్రోజుల్లో అవే తగ్గిపోతాయిలే..."అన్నాడు ఆమె పడుతోన్న బాధకు ఓదార్పుగా.

"నా ఏడుపంతా మీ బోడి దెబ్బలు కోసం కాదు. ఈ సీరియల్లోని 'అమ్మాయి నవ్వితే...' చూడాలని ఏడు సంవత్సరాలుగా ఏడుస్తూ... ఎదురు చూస్తున్నాను. ఈ రోజు–రెండువేల రెండువందల పదహారో ఎపిసోడ్లోనైనా నవ్వుతుందేమోనని కొండంత ఆశతోనూ, గుండె నిండే ఆయాసంతోనూ వచ్చాను... ఆ అమ్మాయికి ఆసరాగావున్న ఒక్కగానొక్క వాళ్ళమ్మ కూడా ఈ రోజే చచ్చిపోయిందండీ!... ఇక 'అమ్మాయి నవ్వితే...' చూడాలనే నా ఆశ... అత్యాశగానే మిగిలిపోనుందా!?... ఓరీ దేవుడా?!" అంటూ వెంకటలక్ష్మి మళ్ళీ భోరున విలపించసాగింది.

ఒళ్ళంతా చెక్కుకుపోయి, మండిపోతున్న దెబ్బలకు నోటితో గాలి ఊదుకుంటున్న వెంగళరావు, భార్య మాటలకు ఝుళ్ళున షాక్ కొట్టినట్టుగా ఊదుకోవడం మర్చిపోయి, ఆ నోటినే వెళ్లబెడుతూ కొండపల్లి బొమ్మలా బిర్రబిగుసుకుపోయాడు.!!



సౌజన్యంతో
'అమ్మాయే నవ్వితే...'
అంశంతో నిర్వహించిన కథల పోటీలో
బహుమతి పొందిన కథ

# గుండె లయ తప్పింది



తెలికిచెర్ల విజయలక్ష్మి
9301421243

"ఒరేయ్ కామేశం!...నీ పెళ్ళి చూడాలనే ఆశతో కళ్ళు కాయలు కాస్తున్నాయిరా!"

"బామ్మా! నీ కళ్ళనించీ మావిడికాయల్నే కాయించు! మావిడి బద్దలు వేసుకుంటే సుద్దపప్పులో నంచుకుని తినచ్చు!" అంటూ నవ్వుతున్న మనవడిని చూసిన బామ్మ కోపంతో– "ఒరేయ్! నీకు అన్నిటికీ వెటకారాలేరా!... మీ అమ్మా, నాన్న తగువు లాడుకుని, నిన్ను నా ప్రాణానికి వదిలి పోయారు. నువ్వొక ఇంటివాడివైతే చూడాలని ఉందిరా!" అంటూ కన్నీరు పెట్టుకుంది బామ్మ.

తెలిసీ తెలియని వయసులో తల్లితండ్రుల విడిపోవడంతో వివాహబంధంపై విరక్తి కలిగిన కామేశం... బామ్మ నస నించీ ఎలా బయట పడాలా అని ఆలోచిస్తుంటే...

"మా అన్నయ్య మనవరాలు, పెళ్ళికి ఉందిరా! ఒక్కసారి చూసి వద్దాము. నీకు నచ్చకపోతే మరి నీ పెళ్ళి ఊసెత్తను!" అంటున్న బామ్మ మాటలకు...

"పెళ్ళి చూపులే కదా! వెళ్ళి ఆ అమ్మాయిని బాగా బెదరగొట్టేస్తే సరిపోతుంది!" అనుకున్న కామేశం... "సరే వినయితే! పెళ్ళి చూపుల్లో ఆ అమ్మాయికి తెలుగుపై పరీక్ష పెడతాను. అందుకామె సిద్ధమైతే నేను రెడీయే!" అన్నాడు.

✦✦✦



పెళ్ళి కూతుర్ని చూడగానే చెమటలు పడుతున్న కామేశం ధైర్యం తెచ్చుకుని...

"మీ పేరును దీర్ఘాక్షరాలలో చెప్పండి?" అన్నాడు బింకంగా.

"సీతా...." అంది నవ్వుతూ పెళ్లికూతురు.

"అల్ప ప్రాణాక్షరాలతో... ఒక పదం చెప్పండి?"

"గడప!" అంటూ గుమ్మం వైపు చూపిస్తున్న పెళ్లికూతురు వైపు కాస్త ధైర్యంగా చూస్తూ–

"మహాప్రాణాక్షరాలతో... ఒక పదం చెప్పండి."

"ఝషం!" అంటున్న పెళ్లికూతురు చలాకీ తనానికి అచ్చెరువొందాడు కామేశం.

"లింక్ అనే ఇంగ్లీష్ పదానికి అర్థం తెలుగులో చెప్పండి?"

"బంధము, లంకె!" అంటూ చిరునవ్వు నవ్వుతున్న పెళ్ళికూతురు మాటలకు లంకె బిందెలు దొరికినట్టు ఉబ్బి తబ్బిబ్బవుతూ...

"ఒక క్రియా రహిత వాక్యం చెప్పండి!"

"మీరు నాకు నచ్చారు!"

"క్రియా సహిత వాక్యం?"

"నేను వంట బాగా చెయ్యగలను!"

"ఒక్క సమాపక క్రియ..."

"చెప్తాను!"

"ఒక్క అసమాపక క్రియ"

"చెప్పి..." అంటూ ఆ అమ్మాయి నవ్వుతుంటే కామేశం గుండె లయతప్పింది.

వీరిద్దరి సంభాషణల మధ్య కెమిస్ట్రీని గమనించిన బామ్మ, ఆలస్యం చెయ్యకుండా పెళ్ళికి ముహూర్తం పెట్టించింది.


✦✦✦


మొదటి రాత్రి ముగ్ధలా కూర్చున్న భార్య ముంగురులు సవరిస్తూ కామేశం...


"డిగ్రీలో తెలుగు స్పెషల్ తీసుకున్నవా?" అన్నాడు మురిపెంగా.

"అంత సీను లేదు. మీరు, తయారు చేసిన క్వశ్చన్ పేపర్ని, మీ బామ్మ లీక్ చేసింది... కాల్ సెంటర్ తెలుగు విభాగంలో పనిచేస్తున్న నేను, లీకైన పేపర్‌కి సులువుగా ఆన్సర్ ఇవ్వగలిగేను!" అంటూ పకపకా నవ్వుతున్న నితిని చూస్తుంటే... కామేశం గుండె మళ్ళీ లయ తప్పింది.

# బుక్ ఎగ్జిబిషన్‌లో హాస్యానందాలు –దాస్



సౌజన్యంతో
'అమ్మాయే నవ్వితే...'
అంశంతో నిర్వహించిన కథల పోటీలో
బహుమతి పొందిన కథ

# అమ్మాయే నవ్వితే...



మన్నవ నాగ లలిత శ్రీదేవి,
8500482586

'ఈ నోటు తీసుకొని కొత్త నోటు ఇవ్వరా?' అంటూ పర్సులో నుంచి చినిగి పోయిన అయిదు వందల రూపాయల నోటు తీసి కౌంటర్‌లో వున్న ఆమెకు ఇచ్చాడు సుధాకర్.

అది ఒక నోట్ల ఆసుపత్రి... అక్కడి చినిగిపోయిన, పాడైపోయిన నోట్లు తీసుకొని, అది మంచి నోటే అని నిర్ధారించుకొన్న తర్వాత, అందులో నుంచి వారి కమీషను తీసుకొని మిగిలిన నగదును కస్టమర్‌కు అందచేస్తారు... పద్ధతి ప్రకారం ఇవ్వాల్సిన నగదును సుధాకర్‌కి ఇచ్చింది. ఇస్తూ చిన్నగా నవ్వింది.

పరధ్యానంగా డబ్బును తీసుకుంటూ... ఆమె వైపు ఓరగా చూసాడు సుధాకర్.

అంతే! ఉలిక్కిపడ్డాడు. ఒక్కసారిగా షాక్ తిన్నాడు.


కౌంటర్‌లోనున్న అమ్మాయి నవ్వుతోంది.

చాలా అందంగా వుంది. ఆ నవ్వులో ఫీల్ వుంది. ఒక్కసారిగా సుధాకర్‌కి ఏదో అయినట్లయింది... 'మీ పేరు' అని కొంత వచ్చీ రానీ మాటలతో... తడపడుతూ అడిగాడు..

"తన్మయి!" అంతే మత్తుగా చెప్పింది ఆమె పెదాల మీద లిప్‌స్టిక్ పోకుండా పొడి పొడిగా!

సుధాకర్‌కి ఆ రాత్రి నిద్ర పట్టలేదు...

ఏదో కలలు... ఎంత అందంగా వుంది...



తెల్లటి మేనిచాయ... నల్లని కురులు... ఆ నవ్వు... ఏం చెప్పాలి... తన్మయి గురించి... ఎంత చెప్పినా తక్కువే! వయసు కూడా ఇరవై కూడా వుండవేమో... తనకేమో ఇరవై ఆరు! జోడి కూడా బాగుంటుంది... తనో ఎగ్జిక్యూటివ్... జీతం కూడా బానేవుంది... మరీ చిన్న ఉద్యోగం అమ్మాయిని ఇంట్లో వాళ్ళు ఒప్పుకుంటారో లేదో తెలీదు... అయినా తను ప్రేమించాడు... మొదటి చూపులోనో ప్రేమించాడు. ఆమె నవ్వుకు బానిస అయిపోయాడు.

పక్క మీద పొర్లుతూనే వున్నాడు...

ఉదయాన్నే తల్లితండ్రులకు ఈ విషయం చెప్పాలి... వాళ్ళు ఏమనుకున్నా సరే... ఎలానూ పెళ్ళి సంబంధాలు చూస్తున్నారుగా!

తెల్లారింది. రాత్రి నిద్ర తక్కువైనా ప్రేమ ముందు నిద్ర వెల వెల పోయింది. మళ్ళీ తన్మయి దగ్గరకు వెళ్ళటం ఎలా... ఆలోచించాడు సుధాకర్. వెంటనే ఒక ఆలోచన తట్టింది.

ఆఫీసుకు లేటుగా వస్తానని చెప్పి తన్మయి ఆఫీసుకు పరిగెత్తాడు.

మనసు ఉండ బట్టలేకపోతుంది. మళ్ళీ తనని చూడాలి. అంతే!

నోట్ల ఆసుపత్రిలోకి అడుగుపెట్టాడు.

కౌంటర్‌లో ఎవరో మహిళ కూర్చుని వున్నారు.

చూస్తుంటే పెద్ద వయసులా వుంది. పైగా అంత కళగా కూడా లేదు... ఏదో అన్నట్లు వుంది.

సుధాకర్‌ని చూసి నవ్వింది... 'ఏమిటి అన్నట్లు'.

తన చేతిలో వున్న అడ్డంగా చినిగిన రెండు వేల రూపాయలు నోటును చూపించాడు.

"ఒక్కక్షణం కూర్చొండి! ఈ రోజు ఇంట్లో పనులు అవలేదు. హడావుడిగా వచ్చాను. కౌంటర్ సర్దుకొని మీకు డబ్బు ఇస్తాను... అంత వరకు రెండువేల రూపాయల నోటుని మీ వద్దే వుంచండి." అంటూ లోపలకు వెళ్ళింది... మళ్ళీ కౌంటర్‌లోకి వచ్చింది. బహుశా లోపల బీరువాలో నుంచి డబ్బు తెచ్చి కౌంటర్‌లో పెట్టుకుంటోందనుకుంటా...

సుధాకర్ లేచి కౌంటర్ వద్దకు వెళ్ళి చిన్నగా దగ్గాడు.. 'ఈ రోజు తన్ను (అప్పుడే సుధాకర్ ముద్దు పేరుకూడా పెట్టేసుకున్నాడు) రాదేమో... సెలవేమో...మనసులో అనుకుంటూ.. "నిన్న ఒకమ్మాయి ఇక్కడ వుండాలి. తన పేరు తన్మయి...' అంటూ ప్రశ్నార్థకంగా చూసాడు సుధాకర్.

కౌంటర్‌లో మహిళ కిలా కిలా నవ్వింది.

"ఆ తన్మయిని నేనేనండి! చెప్పానుగా ఈ రోజు ఇంట్లో పనులు తొందరగా అవలేదు... హడావుడిగా వచ్చేశాను అని... ఆ తొందరలో మేకప్ వేసుకోవటం మర్చిపోయాను... " ఆమె చెప్పుకుపోతోంది... అంతే! 'మళ్ళీ వస్తాను' అని చెప్పి ఆ కౌంటర్ ముందు నుండి ఎంత వేగంగా బయటకు వచ్చాడో తెలీదు... వస్తూ ఒక్కసారిగా చేతి వంక చూశాడు...

రెండు ముక్కలైన రెండు వేల రూపాయల నోటు నవ్వుతూ అడుగుతోంది...

'చక్కగా వున్న నన్ను... రెండు ముక్కలు ఎందుకు చేశావని...!!

## హాస్య బ్రహ్మలు

ప్రభాకర్ అంతోటి






### సూర్యకాంతం

తెలుగువారి ఇళ్ళల్లో సూర్యకాంతం పేరు తెలియని వారు ఉండరంటే అతిశయోక్తి కాదు!.. తూర్పుగోదావరి జిల్లా వెంకట కృష్ణరాయపురంలో 1924లో అక్టోబరు 28న జన్మించారు.

సంసారం అనే చిత్రంలో మొదటి గయ్యాళి అత్త పాత్రతో పోషించారు. ఆమె ప్రత్యేకంగా హాస్యం చెయ్యకపోయినా ఆమె సంభాషణలు చెప్పే తీరు ప్రేక్షకులకు నవ్వు తెప్పిస్తుంది.



సౌజన్యంతో
'అమ్మాయే నవ్వితే...'
అంశంతో నిర్వహించిన కథల పోటీలో
బహుమతి పొందిన కథ

# ఎదురింటావిడ నవ్వింది!!



భాగ్యలక్ష్మి అప్పికొండ,
9441571733

**చాటలో ఉన్న బియ్యంలో రాళ్ళను ఏరి పారేస్తూ మధ్య మధ్యలో బియ్యపు గింజలను నోట్లో వేసుకుని– "ఏవిటే సత్యా!?... ఆ ఎదురింటావిడ అంతలా పగలబడి నవ్వుతుంది?..." అడిగింది సుమతి కాస్త లోగొంతుతో.**

"మరేం!... మొన్నే పంట్లో పుచ్చు పోవటానికి పసరు మందు పోయించుకుందట... ఇప్పుడు పంటి వరస బాగుందా... అని చూపించుకోవటానికి నవ్వుంటుందక్కా!!" వాకిలిలో ముగ్గు పెడుతూ... ముసి ముసిగా నవ్వుకుంటూ సమాధానం చెప్పి... వేస్తున్న ముగ్గుకు అడ్డుగా పడుతున్న బారంత జడను వెనుకకు విసురుగా విసిరింది సత్య.

"చాల్ చాల్లేవే!! అది పల్లు చూపించటానికి, నువ్వు జడ చూపించడానికి నవ్వుతారటే నన్ను చూసి! మీరెందుకు నవ్వుతున్నారో, మీరేం చేస్తున్నారో నాకు తెలీదనుకోకండి...నాకన్నీ తెలుసు!" అని ఉక్రోషంగా చేతిలో ఉన్న చాటతో గుమ్మంలోంచి దిగ్గునలేచి, మూతిని ముప్పావలా అంత తిప్పి ఇంట్లోకి వెళ్ళిపోయింది సుమతి.

"అలా కాదక్కా!!" సుమతికి వినపడేంత గట్టిగా అంది సత్య.

ఆ మాట సుమతి వినిపించుకోలేదు. నిఖచ్చిగా చెప్పాలంటే పక్కవాళ్ళు మంచి మాట చెబితే వినే చెడ్డ అలవాటు ఆమెకు అస్సలు లేనే లేదు.

'నేను అసలు విషయం చెప్పేలోపే అక్క అలా వెళ్ళిపోయిందేంటి!?' అని ముగ్గుపిండి చెత్తో పట్టుకొని ఆలోచిస్తున్న సత్యకు... "అమ్మ స్కూలుకి టైమవుతుంది తొరగా తొరగా..." అని చీర కొంగు గట్టిగా లాగుతూ పిలుస్తున్న ఐదేళ్ళ కొడుకు పిలుపు వినబడేసరికి అదాటన ఆ ముగ్గు చిప్ప కాస్తా చంటాడి గుండ్రంటి గుండు మీద బొర్లా పడి వాడికి ముగ్గాభిషేకం చేసింది.

"అయ్యో!! అయ్యో!! బేరమాడి మరి నిన్నే కొన్నాను రా పావుగ్లాసు పదిహేను రుపాయలు పెట్టి... మొత్తం నేలపాలు చేసేశావురా వెధవ!" అని ఒక చిల్లర దెబ్బ వేసింది.

"నువ్వే నా మీద పడేసి...నన్నెందుకు కొట్టావ్!" అన్నట్టు రెండు చేతులు కట్టుకుని వాళ్ళమ్మ



వైపు ఒక ఉక్రోషపు చూశాడు చంటాడు.

"చూసింది చాల్లే! మళ్ళీ స్నానం చేయి స్తాను... రా!!" అని భుజాలు తడుముకొంది.

✦✦✦

తర్వాత రోజు మరింత గట్టిగా నవ్వింది ఎదురింటావిడ.

ఆ నవ్వు వంట చేస్తున్న సుమతికి విన బడింది వెంటనే కోపం, ఆవేశం కలగలిపి ఉండబట్టలేని ఉన్మాదపు తిరగమోతతో ఉప్మా పూర్తి చేసి భర్త మొహన పడేసింది.


"ఏంటే ఈ ఉప్మా!?" కాస్త గొంతు పెంచి పెంచనట్టుగా అడిగాడు.

"ఏం?!" సుమతి పెంకులు ఎగిరెలానే అంది.

"మరెం లేదు! ఉప్మా నీ... కాదు...కాదు నా మొహంలా ఉందేమిటాని?" పూర్తిగా తన గొంతు తనకే వినబడేటట్టుగా గొణుక్కున్నాడు ఆ అల్పజీవి.

"ఏం నాకు చెవులు వినబడవనుకున్నావా!! నీ మొహంలానే ఉంది ఉప్మా! ఇంత కన్నా ఏం చేసేది ఇంట్లో ఈ ఉప్మా నూకే ఉంది. ఆ ఎదురింటాయన రోజుకి ఏదో ఒకటి తేవటం. వాళ్ళావిడ–

"ఆహా! ఓహో!!" మని విరగబడి నవ్వటం... నువ్వు మట్టుకు నే చేసిన ఉప్మాలో నీ పోలికలు చూస్తూ గడిపేయ్. ఇంటిక్కావల్సినవేవీ తీసుకు రాకు! అసలు నీకు బాధ్యత తెలిస్తే ఆవిడెం దుకు మనింటికి వినబడేట్టు నవ్వుతుంది?!"




అని మరో గరిటెడు ఉప్మా ఆ పెద్దమనిషి కంచంలో గిరాటేసింది.

వాళ్ళావిడ ఏం చెప్పిందో!? ఏం చేయాలో అర్ధం కాని ఆ బడుగుజీవి కంచంలో ఉన్నా ఉప్మాని కసి తీరా తినేసి...ఒక చెయ్యి షర్టు జేబులో మరో చెయ్యి ప్యాంటు జేబులో వేసు కుని అలా ఇంట్లోంచి నడుచుకుంటూ బయ టికి వెళ్ళిపోయాడు.

'ఇదేంటి ఏం మాట్లాడకుండా వెళ్ళిపోతు న్నాడు... అయినా ఎక్కడికి పోతాడు... రాత్రైతే ఉప్మా తినడానికి ఇక్కడికే వస్తాడు!..." అని కొంగు బొడ్లో దోపుకొని... గరిటెపట్టుకొని వంటింట్లోకి వెళ్ళిపోయింది.

✦✦✦

సాయంత్రానికల్లా ఆ దిగువ మధ్య తరగతి మానవుడు ఒక సంచి...ఒక ప్యాకెట్... ఒక డబ్బాతో ఇంటికి తిరిగొచ్చాడు.

సుమతి కళ్ళలో ఉప్మాలో జీడిపప్పు చూసి నంత ఆనందం.

వెంటనే "ఏవండి!! ఇంత బరువు మీరేం మోస్తారు? ఇటివ్వండి!" అని గబగబా లోప లికి తీసుకెళ్ళి సర్దేసింది.

ఒక్కొక్కటి తెరచి... చూసి సంబరపడి పోయింది. ఒక గంట తర్వాత ఊరంతా విన పడేలా ఏడవటం మొదలుపెట్టింది.

పక్కింటి సత్య పరుగున– "అక్కా!... అక్కా ఏమయింది?"అని సుమతి దగ్గరికి వెళ్ళి కిందనున్న సామాన్లు చూసింది.


"ఇదంతా ఆ ఎదురింటావిడ వల్లే... దాని నవ్వు వల్లనేనే!" అని మళ్ళీ ఒకటిన్నర రాగం అందుకుంది.

"అలా కాదక్కా!" అని సత్య చెబుతున్నా సుమతి రాగంలో శృతి ఏ మాత్రం తగ్గించ ట్లేదు.

"అయ్యో!! ఏవయింది సుమతి అంతలా ఏడుస్తున్నావు? ఎవరికైనా...." అని అంటూ కింద పడి ఉన్న సరంజామా చూసి... ఆగలేక ఆపుకోలేక పడిపడి నవ్వింది ఎదురింటావిడ.

"ఆగవమ్మా!! ఎందుకంత నవ్వు? ఆ నవ్వే నా కొంప ముంచింది!" అంది ఉగ్గబట్టలేక.

"నా నవ్వా!" అని మళ్ళీ నవ్వింది ఎదురిం టావిడ.



చేతిలో గరిటె ఉన్నా పక్కన నవ్వుతుంది వాళ్ళాయన కాదు కనుక చెయ్యి ఆడించలేక గుడ్లు గుడ్లగూబలా చేసి ఎదురింటావిడ వైపు చూస్తూ ఉండిపోయింది.

నవ్వీ, నవ్వీ అలసిపోయిన ఎదురింటావిడ–

"నువ్వేం చెప్పలేదా సుమతికి!" అని సత్య వైపు చూసింది.


"అసలు చెప్పనిస్తేగా" అంది సుమతి వైపు తలతిప్పి.

"అసలేంటి విషయం?" అన్నట్టు అయోమయంగా చూసింది సుమతి వాళ్ళిద్దరివైపు.

ఎదురింటావిడ ఆ సరంజమా ఎదురుగా కిందన కూర్చుని మిగిలిన ఇద్దరిని కూడా కిందన కూర్చోమన్నట్టు సైగ చేసింది.

అందరు కిందన బాసిపట్టు వేసుకుని కూర్చున్నారు.

"మొదట మా ఆయన అది తీసుకొచ్చాడు... అని ఎదురుగా ఉన్న బియ్యం చూపించింది. తక్కువ ధరకి అదే ఐదొందలకే 'సన్న బియ్యం' అని తీసుకొచ్చాడు... తీరా చూస్తే అవి కోటా బియ్యం! తర్వాత ఆ డబ్బా తీసుకొచ్చాడు నాలుగొందలకి రిఫండాయిలని! తీరా డబ్బా విప్పి చూశానా... నీళ్ళ మీద నూనే తేలుతూ ఉంది. ఆ తర్వాత అదిగదిగో ఆ మిక్సీ తీసుకొచ్చాడు. అది ఒకటంటే ఒకసారే తిరిగి ఆగిపోయింది..." అని విషయం వివరంగా చెప్పి ఆ సామాన్లవైపే చూస్తూ మెటికలు విరిచి ఆ అమ్మిన వాళ్ళని నోటికొచ్చిన శాపనార్థాలు




పెట్టింది.

"మరి నువ్వెందుకు నవ్వావ్?" అంత క్లిష్ట పరిస్థితుల్లో కూడా లా పాయింట్ తీసింది సుమతి.

"నువ్వే చెప్పు సుమతి!! నువ్వు, నేను ఏడిస్తే నలుగురు వస్తారు అదే మగవాళ్ళు ఏడిస్తే ఎవరైనా వస్తారా!? ఎవరు రారు... ఒకవేళ ఎవరైనా వచ్చినా దెప్పి పొడుస్తారు. అవునా!?" ఎదురింటావిడ తదేకంగా సుమతి కళ్ళల్లోకి అమాయకంగా చూస్తూ అడిగింది.

"అయినా నేనడిగింది... నువ్వెందుకు నవ్వావని కదా!!" ఈసారి ఉండలు చుట్టిన ఉప్మా అంత గట్టిగా అడిగింది సుమతి.

"మరెంలేదు! మొదటిసారి బియ్యం బస్తా తెచ్చినప్పుడు మనకెందుకు ఉన్న డబ్బులతో ఎంత వస్తే అంత తీసుకురాకుండా ఎందుకివి తీసుకొచ్చావు. నీకెందుకు అంత ఆశ?" చిన్న మొట్టికాయ పెట్టాను. దానికే ఆయన చిన్నగా ఏడుపందునుకున్నాడు....


...నలుగురికి వినబడితే బాగోదని నేను ఆ ఏడుపుకి తగ్గట్టుగా నవ్వాను.

రెండోసారి నూనె డబ్బా తెచ్చినప్పుడు–

"ఇంకా బుద్ధి రాలేదా!!" అని కాస్త భయం చెప్పడానికీ వీపు మీద చరిచాను! అంతే... గట్టిగా ఏడవటం మొదలు పెట్టాడు. నేనూ గట్టిగా నవ్వాను. మూడోసారి మిక్సి తెచ్చి అది తిరగలేనప్పుడు ఆయనకి తెలివి కాస్త దారికి తేవాలని కొంచెం గట్టిగా తొడపాశం పెట్టానంతే!... ఆయన పెద్ద పెట్టున ఏడవటం మొదలుపెట్టాడు... ఆయన పరువెక్కడ పోతుందో అని భయపడి ఎంతో కష్టపడి అంతే గట్టి గట్టిగా నవ్వాను సుమతి!" అని తన చీర చెంగుతో కళ్ళద్దుకుంది ఆ ఎదురింటావిడ.

అంతటి కష్ట సమయంలో కూడా భర్త పరువుని కాపాడటానికి ఎంతో తాపత్రయపడిన ఆ ఎదురింటావిడ పాతివ్రత్యానికి మిగిలిన ఇద్దరి కళ్ళు చెమ్మగిల్లాయి.

ఇదంతా దూరం నుంచి చూస్తూ... వింటున్న సుమతి భర్త మారు మాట్లాడకుండా సుమతి కంటపడకుండా... రెండు చేతులు జేబులో పెట్టుకుని తిన్నగా ఎదురింటావిడ ఆయనని పలకరించటానికి వెళ్ళాడు.



సౌజన్యంతో
'అమ్మాయే నవ్వితే...'
అంశంతో నిర్వహించిన కథల పోటీలో
బహుమతి పొందిన కథ

# పంచ్



భాగవతుల భారతి,
8121712950

**'అమ్మాయే సన్నగా అరనవ్వే నవ్వగా... మతితప్పీ కుర్రాళ్ళు మంచానపడ్డారే!' పాటవింటూ... నాన్సెన్స్... ఏదీ!? ఓ అమ్మాయిని నన్నుచూసి నవ్వమనూ!... మంచానపడతానో లేదో చూద్దాం... ఇక్కడ ఆదిత్య! విక్రమాదిత్య!! ఉడుత ఊపులకు కుందేళ్ళు బెదరవ్... అలాగే అమ్మాయి నవ్వులకు ఈ సింహం అదరదు... అనుకుంటూ... బండి స్టార్ట్ చేసాడు కాలేజికి.**

'బస్టాప్‌లో నుండి వెడతా.... అమ్మాయిల నవ్వు నన్నేం చేయలేదని నిరూపిస్తా... కవులు రాసేవన్నీ 'కవిత్వం' కాదూ... 'కపిత్వం' అని నిరూపణ చేస్తా!' అనుకున్నాడు.

"హాయ్!ఆదీ! నుంచునీ నుంచునీ కాళ్ళులాగుతున్నాయ్. బస్సులన్నీ ఫుల్లు... లిఫ్ట్ ప్లీజ్!" అంటూ నవ్వింది మేజువాణి.

'దీని దుంపతెగ! దొరక్క దొరక్క దీనికే దొరికానా?... దాని నవ్వు చూడు... మేజువాణి అని పేరు చూడూ.... ఆ పేరుకు అర్థం తెలిసే పెట్టారా?' ఇప్పుడేం చేయటం?... బండి ఎక్కించుకుంటే నవ్వుచూసే ఎక్కించుకున్నావని మనసు ఘోష పెడుతుంది.

'నో!' అనుకుంటూ వెళ్ళిపోయాడు.

"హమ్మయ్య నేనే గెలిచా!"



కాలేజిలో బండి పార్క్ చేసి స్టైల్‌గా-

"హాయ్ ఫ్రెండ్స్!" అన్నాడు.

"ఆదిత్యా!... వచ్చావా!... నీ కోసమే చూస్తున్నాం రా!"

"ఏంటిట?"

"అటుచూడు..." వాళ్ళు చూస్తున్న చూపుల వెంబడి తన చూపులు పరుగెత్తిస్తే అక్కడ సీతాకోకచిలుకల్లాంటి తన క్లాస్ ఆడపిల్లలు జోక్స్ వేసుకుంటూ నవ్వుకుంటు న్నారు... ఆ దృశ్యం చూసి ఆనంద పడి పోతున్న తన ఫ్రెండ్స్‌తో...

"ఏముందిరా అక్కడ?"

"అమ్మాయే నవ్వింది ...నాకెంతో నచ్చింది వారెవా!" పాట అందుకున్నాడు ఫల్గుణ.

"ఈ ఆదిత్యని ఏ నవ్వూ ఏమీ చేయలేదు మనసు కదిలించ లేదూ... మతిని భ్రమింప జేయలేదు..."

"అబ్బా! ఛ...నిజమా?...అంత గొప్పవాడివా? నువ్వా?"

"ఆ... కావాలంటే చూసుకోండి. ఆ నవ్వులు నన్నేం చేయలేవు. నేను క్యాంటిన్‌కి పోతున్నా!..."

అతని వెనుకే దారితీసిన మిత్ర బృందం అమ్మాయిల నవ్వులను ఆస్వాదించకుండా ఉండలేక వెనక్కితిరిగి చూస్తూనే నడుస్తు న్నారు.

"వెనక్కి తిరిగారో ఇక వెనుకేరా!" హెచ్చ రిస్తున్న విక్రమాదిత్యను ఎలాగైనా ఓడించా లని కంకణం కట్టుకుని.... విక్రమాదిత్యకు తెలియకుండా...

"రేయ్! మామా!... చేయి చేయీ కల పండిరా! ఎలాగైనాసరే మనవాడూ గొప్పోడేం కాదని నిరూపించాలిరా!" చేతిలోచేయి వేసు కున్నారు.

ఆదిత్యను నవ్వుల స్కాంలో ఇరికించాలని తమ సహవిద్యార్థినుల దగ్గరకు వెళ్ళి... కావా లనే జోక్స్ వేస్తున్నారు ఆదిత్య చూసేలా!

కానీ... అనవసరంగా ఏ అమ్మాయీ నవ్వట్లా! పైగా దూరంగా జరుగుతున్నారు.

ఈ విషయం చారుల ద్వారా ఎలాగో తెలు సుకున్న ఆదిత్యలో ఓ శాడిస్ట్ నిద్రలేచాడు.

అసలు అమ్మాయినే నవ్వకుండా చేస్తే?!.... ఐడియా!

ఏ అమ్మాయి కనబడినా ఫ్రెండ్స్ చూస్తుం డగా... దగ్గరకువెళ్ళి–

"హాయ్ బేబీ!" అని పళ్ళుబయటపెట్టి నవ్వటం మొదలుపెట్టాడు.

వాళ్ళు నవ్వటం అటుంచి... వింతగా చూస్తూ పారిపోతున్నారు.

'హమ్మయ్య!... అమ్మాయి నవ్వగానే... ఆదిత్య మనసు పారేసుకున్నాడు అనే అప నింద ఇకరాదు. ఇదే ఫాలో అవుతా! అనుకుని ఇంకాస్త రెచ్చిపోయి ఇంటాబయటా, కాలే జీలో, బస్టాప్‌లో అమ్మాయి కనబడగానే, ఆగి పోయి మరీ... ఇకిలిస్తూ... అమ్మాయి ముఖం మీద నవ్వు మాయం చేసేస్తున్నాడు.

"ఏరా! మామా! చూసారుగా!... మీ బెట్‌లో నేనే గెలిచాను... నన్నుచూసి ఏ అమ్మాయీ నవ్వదూ! నవ్వినా.... ఈ విక్రమాదిత్య.... హా!హా!!... ఈ శుభసందర్భంలో మీ అందరికీ పార్టీ! నా ఖర్చుతో సినిమా చూపిస్తా పదండి!" తీసుకుపోయాడు.

టికెట్ కౌంటర్ దగ్గర ఓ చక్కటిచుక్క ఇటే చూస్తోంది.

కన్నుగీటి నవ్వాడు.

అంతే! కళ్ళు తెరిచి చూస్తే గవర్నమెంట్ హాస్పటల్ బెడ్ మీద ఒక కన్నే తెరిచాడు.

"వామ్మో!... నా రెండో కన్నేదిరా!?..." అరిచాడు.

"నేనే పీకించేసా!..." సినిమాహాలు దగ్గరి బ్యూటీ గదిలోకివచ్చింది... కానీ ఈసారి పోలీస్ యూనిఫామ్‌లో ఉంది.

"అమ్మాయి నవ్వితే చక్కగా పరిసరాలకు ఆహ్లాదం వస్తుంది. మీ కాలేజిలో వేలమంది అమ్మాయిలు రోజూ నవ్వుతూనే ఉన్నారు. ఏమన్నా జరిగిందా?... నీలాంటి అబ్బాయి వెకిలిగా నవ్వితే... చావుతప్పి కన్నులొట్ట పోతుంది ఇలా! నీ ప్రవర్తన గురించి భయంతో మీ ప్రిన్సిపల్ కంప్లైట్ ఇచ్చారు... ఈవ్ టీజింగ్ ఎఫ్.ఐ.ఆర్ అంటూ.... భవిష్యత్తు పాడుచెయ్యను. బుద్ధిగా ఉండూ!!" అంది.

"మరి నా కన్నూ?!!"

"ఏంలేదు!... కన్ను గిలికి నందుకు పంచ్ ఇచ్చా! డాక్టర్ సరిచేస్తారు...బై!"


"అబ్బాయే నవ్వితే పోలీసు పంచ్ తగిలితే కన్నంతా వాచిపోయీ... మంచానపడతాడే..."

తన స్నేహితుల రాగాలాపన విన బడి ఒక కన్ను తెరిచి చూసి....


"వాఁ...." అంటూ... ఆరునొక్క రాగం అందుకున్నాడు.

## దెయ్యాల గోల

-ఎన్.పి.ఎస్.రావు




'అమ్మాయే నవ్వితే'...



సౌజన్యంతో
'అమ్మాయే నవ్వితే...'
అంశంతో నిర్వహించిన కథల పోటీలో
బహుమతి పొందిన కథ

# పాపం! బుచ్చిబాబు!



డి.వి.డి.ప్రసాద్,
9437094331

**కాలేజీ బ్యూటీ భవాని తన వైపు అందంగా నవ్వుతూ చూసేసరికి బిత్తరపోయాడు బుద్ధిమంతుడైన బుచ్చిబాబు... చిత్తైపోయాడు కూడా!**

**అతని క్లాస్ మేట్స్ కూడా వింతగా చూసారా దృశ్యం!**

**వాళ్ళ ఆశ్చర్యానికి అంతే లేదు! బుచ్చిబాబు చాలా సాదాసీదా అబ్బాయి. కాలేజీ బ్యూటీ... అందునా ఆధునికతకు మారుపేరైన భవాని అతనివైపు నవ్వుతూ చూసేసరికి ఎవరికిమాత్రం వింత అనిపించదు?... అయితే, ఒట్టి నవ్వుతో మాత్రమే సరిపెట్టక దగ్గరకు రమ్మని చేతితో సైగ చేసేసరికి మరింత మతిపోయింది!**

అదిచూసి బుచ్చిబాబు స్నేహ బృందమంతా అసూయతో రగిలిపోయారు తమకెవరికీ దక్కని అవకాశం బుచ్చిబాబుకి దక్కినందుకు.

రాముడు మంచి బాలుడిలా ఆమె వద్దకు వెళ్ళిన బుచ్చిబాబుకి ఓ ఉత్తరం అందించి, చిరు నవ్వు నవ్విందామె.

ఆమె నవ్వుకే ఫ్లాటైపోయిన బుచ్చిబాబు, తను కూడా ఆమెవైపు చూసి ఓ వెర్రి నవ్వు నవ్వి ఆ ఉత్తరం అందుకున్నాడు.



## ఏడు వారాల నవ్వులు

Durgamama (ARUN)






"తెలుపు నలుపు సినిమాల్లోలా ఈ రోజుల్లో కూడా ప్రేమలేఖేంట్రా బాబూ... వాట్సప్ ఫేస్ బుక్కుల యుగంలో!" ఆశ్చర్యంగా ముఖం పెట్టాడు హరిశ్చంద్ర ప్రసాద్.

"బుచ్చిబాబు పుస్తకాల పురుగుకదా... అందుకే వాడికి ప్రేమలేఖే సరైనదని భావించి ఉంటుంది భవాని!" చెప్పాడు ఆమె వెంటపడి చెప్పుదెబ్బలు తిన్న చెంగల్రావు.

"ఒరే బుచ్చిబాబూ!... భవాని నుండి ప్రేమ లేఖ అందుకున్న మొట్టమొదటి మొగాడివి నువ్వేరా బుచ్చిబాబూ!... నువ్వు తిన్నా... తినక పోయినా... మాకు మాత్రం పార్టీ ఇవాళ ఇచ్చి తీరాలి!" చెప్పాడు ఉచితంగా తిండి దొరికితే బకాసురుడైపోయే రాందాస్.

"ఇస్తాడులేరా! ఎందుకివ్వడు?... ఇంతకీ, ఆ ఉత్తరంలో ఏం రాసిందిరా ఆ బ్యూటీ?..." అని బుచ్చిబాబు వెంటపడ్డాడు చిట్టిబాబు.

"తనకి రాసిన ప్రేమలేఖ మనకందరికీ చూపిస్తాడా ఏం?..." భవానిని ప్రేమించి భంగ పడిన భగీరథ్ తన మనోవేదన వెళ్ళగక్కాడు.

లోలోపల బుచ్చిబాబుకీ ఆ ప్రేమలేఖ ఎంత తొందరగా చదువుదామా ఉంది.

ఆ ఉత్తరాన్ని పట్టుకొని కామన్ రూము వైపు నడిచాడు.

ముద్దపప్పులా ఉండే బుచ్చిబాబులో ఏమి చూసి అతన్ని ప్రేమించిందో తెలియక బుర్రలు బద్దలు కొట్టుకుంటున్న... అతని స్నేహితుల బృందం కూడా అతన్ని అనుసరించింది.


స్నేహితులందరి సమక్షంలో గొప్పగా... హీరోలా ఫీలైపోతూ, భవాని ఎంతో ప్రేమతో... అందించిన ఉత్తరం తెరిచి పైకి బిగ్గరగా చదవ సాగాడు బుచ్చిబాబు.

"బ్రహ్మపురంలో నెలకొన్న బ్రహ్మచారి బ్రహ్మానందబాబా సర్వ శక్తి సంపన్నుడు. తనని కొలిచిన వారికి కొంగుబంగారం అయ్యాడు... భక్తుల కోరిక తీర్చే కల్పవృక్షమే బ్రహ్మానంద బాబా. అతన్ని కొలిచిన కోటేశ్వర్రావు కోటికి పడగలెత్తాడు. బ్రహ్మానందబాబాని భక్తి శ్రద్ధలతో భజన చేసిన రాజయ్య రాజకీయాల్లో పైచేసి సాధించి ఎమ్మెల్యేగా గెలుపొంది... మంత్రి అయ్యాడు...బాబా చలువవల్ల చలపతి రావు బిజినెస్ మాగ్నటయ్యాడు. బ్రహ్మానంద బాబా మహత్యం శంకించిన వాళ్ళు అధోగతి పాలయ్యారు... ఈ ఉత్తరం అందినవాళ్ళు పాతిక ఉత్తరాలు స్వదస్తూరితో రాసి పంచి బ్రహ్మానందబాబా మహత్యాన్ని ప్రపంచమంతా వ్యాపింప చేయాలి... లేనిచో వారికి అష్ట కష్టాలు ప్రాప్తిస్తాయి!" అని రాసి ఉంది అందులో.

అది చదివిన బుచ్చిబాబు మొహం నల్లగా మాడిపోయింది.

నవ్వాలో ఏడ్వాలో తెలియని డైలమాలో పడిపోయాడు పాపం బుచ్చిబాబు!

పక్కకి తిరిగి చూసిన బుచ్చిబాబుకి అక్కడ ఒక్కడు కనిపిస్తే ఒట్టు! ఆ ఉత్తరాన్ని పాతిక కాపీలు చేసి తమకెక్కడ అంటగడ్తాడోనని... తక్కున మాయమై పోయారంతా!



సౌజన్యంతో
**'అమ్మాయే నవ్వితే...'**
అంశంతో నిర్వహించిన కథల పోటీలో
బహుమతి పొందిన కథ

# వెన్నెల నవ్వు



శ్రీదేవి విన్నకోట,
85199 89793

**"పొద్దున్నుంచి చూస్తున్న ఏమైంది మన సహస్ర తల్లికి, బుంగమూతి పెట్టుకుని కూర్చుంది. మొహంలో నవ్వే లేదు! ఏం జరిగింది?" ఆరాగా అడిగాడు మోహన్రావు మనవరాలు గురించి అడుగుతూ.**

**"ఏమో నాకు తెలీదు! నేనదే అనుకుంటున్నా చిలకలా తుళ్ళుతూ ఉండే పిల్ల మాట్లాడట్లేదెంటని?" జవాబు చెప్పింది అతని భార్య లక్ష్మి.**

**"కోడలైమైనా తిట్టిందేమో... అందుకే మన చిట్టితల్లలా ఉందేమో?" అన్నాడు మోహన రావు.**


అత్త, మామలిలా ఇలా మాట్లాడుకుంటూ... ఉండగానే అక్కడికోచ్చిన కోడలు దివ్య ఏమైందత్తయ్య అని అడిగింది.

"ఏముందమ్మాయ్ పొద్దున్నుంచి సహస్ర మౌనంగా ఉంది...రోజు బాగా అల్లరి చేస్తూ ఆడుకుంటుంది. అందులోనూ ఆదివారమైతే అస్సలు పట్టుకొలెం పిల్లని! ఈ రోజేమో మొహం అలిగినట్టుగా పెట్టుకుని చాలా డల్ గా ఉంది. నువ్వేమైనా అన్నావా?" అంటూ అడిగింది లక్ష్మి.

"అయ్యో! నేను దాన్నేమంటానత్తయ్య!... అసలే తను ఈ ఇంటికి యువరాణి. దాన్నేమైనా అంటే మీరంతా నన్నురుకుంటారా? కనుక్కుంటాను తను ఎందుకలా ఉందో?" అంటూ కూతురు దగ్గరికి వెళ్ళింది దివ్య.

"ఏమైంది బంగారం? ఎందుకలా ఉన్నావు?... అంటూ కూతుర్ని బుజ్జగించి అడిగింది.

"నేనంటే బోలెడంత ప్రేమని చెప్తావు! మళ్ళీ... నేను తమ్ముడు నీకు రెండు కళ్ళు అంటావుగా!" కోపంగా అంది ఆరేళ్ల సహస్ర.



"అవును ఇప్పుడు మాత్రం కాదని ఎవరన్నారు?... మీరిద్దరూ నా ప్రాణం తల్లి!..." అంటూ కూతుర్ని దగ్గరికి తీసుకుంది.

ఇంతలో అక్కడికి వచ్చిన దివ్య భర్త ఆకాశ్, సహస్రని ఎత్తుకొని... ముద్దాడేడు.

"నాకేం అక్కర్లే!...మీ ముద్దులు బుజ్జగింపులు! మీ ఇద్దరికీ నేనంటే అసలు ప్రేమేలేదని... తెలిసి పోయింది. నేనే కాదు తమ్ముడన్న మీకెలాంటి ప్రేమ లేదు!" అంది కళ్ళనీళ్లు తెచ్చుకుంటూ.

"ఏమైంది చిట్టితల్లి! ఎందుకు అంత బాధ!... ఎవరేమన్నారు నిన్ను... అలా ఎందుకు అనుకుంటున్నావు!" అంటూ ఇద్దరూ ఒకేసారి అడిగారు.

"అసలు మీరు లేకుండా మేము ఉండగలమా?" అంటున్న తల్లిదండ్రులతో...



# కార్టూనిస్ట్ కావాలనుకునే మహిళలకు శుభవార్త!

తెలుగు కార్టూనిస్టులలో మహిళ కార్టూనిస్టులు చాలా తక్కువమంది అంటే... వేళ్ళ మీద లెక్కపెట్టుకోగలిగేటంత మందే ఉన్నారు. అందుకని కార్టూన్లు నేర్చుకోవాలనే కోరిక ఉన్న మహిళలకి, వయస్సుతో నిమిత్తం లేకుండా, వాట్సాప్ ద్వారా వారు పరిణతి సాధించేవరకు,

**ఉచితంగా కార్టూన్లు వేయడం నేర్పించడానికి**

**హాస్యానందం వేదిక ఏర్పాటు చేస్తోంది.**

ఈ రంగంలో ప్రముఖ సీనియర్ కార్టూనిస్టులైన

**శ్రీ అరుణ్ మరియు శ్రీనాగిశెట్టిగార్లు**


ఔత్సాహికులైన మహిళలకు కార్టూన్లు నేర్పిస్తారు. ఇంకా కార్టూన్లు వేయడంలో ఏమైనా అనుమానాలు ఉంటే సందేహ నివృత్తి చేస్తారు. మీరు భవిష్యత్తులో ఒక మంచి మహిళా కార్టూనిస్ట్‌గా పేరు సంపాదించడానికి ఈరోజే మీ పేరు ఈ కింది మెయిల్‌లో నమోదు చేసుకోండి.

మీ పేరు, వయసు, చదువు, ఫోన్ నెంబర్‌తో పాటు మీరు వేసిన రెండు బొమ్మలు కూడా జత చేస్తూ...

**telugumahilacartoonists@gmail.com**

ఈ మెయిల్ పంపించండి.





"ఉండగలరు... హా బాగానే ఉన్నారు!" నవ్వుతూ... "నేను చూడలేదనుకున్నారా! మేము లేనప్పుడు మీరు... ఎంత హ్యాపీగా ఉన్నారో... మేము లేమని కొంచెం బాధైనా మీ మొహంలో కనిపించలేదు... చాలా సంతోషంగా నవ్వుకుంటూ ఉన్నారు... నేను చూశా కదా! మీరన్ని అబద్ధాలు చెబుతున్నారు. నేను తమ్ముడు మీకెవ్వరికి అవసరమే లేదు... అందుకే మేమిద్దరం మీ అందరికీ దూరంగా ఎక్కడికైనా వెళ్ళిపోతాం..." తాను పట్టిన కుందేలుకు మూడే కాళ్లు అన్నట్టు, తల అడ్డంగా ఊపుతూ "నేను తమ్ముడు వద్దు మీకు. మేమింక ఉండమిక్కడ!" అంటూ గోల గోల చేయసాగింది సహస్ర.

"ఇప్పుడు ఏమైందమ్మా... అసలు నీ బాధ ఏంటో చెప్పు! అమ్మనాన్నల్ని నేను కోప్పడతానుగా నిన్నేమైనా అంటే..." అంటున్న నానమ్మతో అమ్మానాన్నకే కాదు నీకు తాతయ్యక్కూడా నేను తమ్ముడంటే ప్రేమ లేదు. మీ జట్టు కూడా పచ్చి! పోండం"టూ వాళ్లందరికీ దూరంగా వెళ్లి సోఫాలో కూర్చుంది.

ఇంట్లో వాళ్ళెవరికి అసలేం జరిగిందో... అర్థం కాలేదు. ఒకరి మొఖాలు ఒకళ్ళు చూసుకున్నారు.

ఆఖరికి ఆకాశ్ కూతుర్ని బుజ్జగిస్తూ–

"మా తల్లివి కదూ? ఏమైందో చెప్పమ్మా!" అంటూ మరీమరీ అడిగాడు.

వెంటనే సహస్ర పరిగెత్తుకుంటూ లోపలి గదిలో అల్మారాలో ఉన్న పెద్ద ఆల్బమ్ మోసుకుంటూ వచ్చింది.

అవి దివ్య ఆకాశ్ పెళ్లిఫోటోలు.

ఒక్కొక్కటి తీసి చూపిస్తూ..."చూడండి! నేను కానీ తమ్ముడు కానీ ఎక్కడైనా ఉన్నామా?... మొత్తం అంతా మీరే ఉన్నారు! చాలా హ్యాపీగా ఉన్నారు!! అసలు మేము లేమనే బాధే మీ మొహాల్లో కనిపించట్లే... నన్ను తమ్ముడిని ఎక్కడో ఇంట్లో ఒకమూల వదిలేసి!" అంది ఏడుపు మొహం పెడుతూ.

సహస్ర మాటలకు ఒక్కసారిగా అందరూ తెల్లబోయారు. ఆ తర్వాత అందరి పెదవుల మీదకు నవ్వొచ్చేసింది.

"అది కాదు బంగారూ! అప్పటికి మీరింకా పుట్టలేదు..." అంటూ నచ్చచెప్పబోతున్న పెద్దవాళ్ళకి... "ఏమో అదంతా నాకు తెలియదు మీ పెళ్లికి నన్ను తమ్ముడిని తీసుకువెళ్ళలేదు. ఇందుకు నాకు బాగా కోపం వచ్చింది..." అంటూ మూతి ముడుచుకుంది.

ఈ పిల్లకు అర్థమయ్యేలా ఎలా చెప్పాలా అనుకుంటూ– "సరే నాన్న! మరో నెలరోజుల్లో మా పెళ్ళిరోజు వస్తుంది. అప్పుడు నేను అమ్మ మళ్లీ పెళ్లి చేసుకుంటాం... నువ్వు తమ్ముడు చూద్దురు సరేనా?" అని మాటిచ్చాడు ఆకాశ్.

"నిజంగానా?" కళ్ళు చక్రాల్లా తిప్పుతూ అడిగింది సహస్ర.


"నిజం బంగారుతల్లీ!... నువ్వు చూడడం కోసమే మళ్లీ పెళ్లి చేసుకుంటాం... మీరేమంటారు?" అన్నాడు.


అందరూ చిరునవ్వుతో తమ అంగీకారం తెలిపారు.


"హాఁ! అయితే అప్పుడు మీ పెళ్లి ఫోటోల్లో నేను తమ్ముడు కూడా ఉంటాం!" అని గంతులేస్తూ...


"ఇప్పుడు నా కోపం పోయింది!" అంటూ అమ్మానాన్నలకు ముద్దిస్తూ తాను కూడా పౌర్ణమినాటి వెన్నెల్ల చల్లగా నవ్వేసింది చిన్నారి సహస్ర.


# అమ్మాయే నవ్వితే...













Owned & Published by : Ramu Panda from D.No.8-215/4, Yerrabalem, Guntur Dist.
Printed at: Rainbow Print Pack, Hyderabad. Edited by.Ramu.P

# ఆహ్వానము



మా మాతృమూర్తి దివ్యశ్రీ **జాంబువతి గారిని**
స్మరిస్తూ ప్రతి ఉగాదికి హాస్యానందం అందించే
వార్షిక పురస్కారం

## బంగార్తల్లి పురస్కారం

10,000 రూపాయల నగదు బహుమతి, జ్ఞాపిక, సన్మాన పత్రం

32 సంవత్సరాలుగా ప్రచురణ కర్తగా సాహితీ సేవ చేస్తున్న...
**శ్రీమతి గుత్తికొండ లక్ష్మిగారికి,**
మీ నైపుణ్యానికి, మీ సమర్థతకి ఆనందాభివందనాలతో...
**2023 సంవత్సరపు బంగార్తల్లి పురస్కారం**
అందజేస్తున్నాం!



మార్చి, 19,ఆదివారం, సాయంకాలం 6గంటలకు
విజయవాడ బుక్ ఫెస్టివల్ సొసైటీ సమావేశం మందిరం, విజయవాడ లో

అమ్మాయే నవ్వితే
అంశంతో నిర్వహించిన
హాస్య కథల పోటీలో
విజేతలకు బహుమతి ప్రదానోత్సవం!

**NCCF** వారు
నిర్వహించిన
కార్టూన్ పోటీలో
విజేతలకు బహుమతి ప్రదానోత్సవం!

# తెలుగు కార్టూనిస్టుల దినోత్సవం 2023 సందర్భంగా కార్టూన్ పోటీలు



**శ్రీ తలిశెట్టిరామారావు జయంతి మే,20,**
**తెలుగు కార్టూనిస్టుల దినోత్సవం** సందర్భంగా
డా॥ కె.వి.రమణగారి ఆశీస్సులతో
హాస్యానందం నిర్వహిస్తున్న
ఈ కార్టూన్ పోటీలో
మన కార్టూనిస్టులు పాల్గొని
విజయవంతం చేయాలని కోరుతూ...

| | | |
|---|---|---|
| మొదటి బహుమతి | - ₹ 10,000/- | + ప్రశంసా పత్రం + జ్ఞాపిక |
| రెండవ బహుమతి | - ₹ 6,000/- | + ప్రశంసా పత్రం + జ్ఞాపిక |
| మూడవ బహుమతి | - ₹ 4,000/- | + ప్రశంసా పత్రం + జ్ఞాపిక |
| విశిష్ట బహుమతులు (20) | - ₹ 1,000/- | + ప్రశంసా పత్రం |

నిబంధనలు: ✦ సబ్జెక్ట్ మీఇష్టమే ✦ అశ్లీల కార్టూన్లు పంపవద్దు ✦ ఒకరు 4 కార్టూన్లు మాత్రమే పంపాలి ✦ పరిశీలనలో ఉన్నవి, కాపీ కార్టూన్లు పంపవద్దు ✦ కార్టూన్ అటాచ్ చేసేటప్పుడు మీ పేరు ఫోన్ నెంబరు తప్పనిసరిగా రాయాలి ✦ ఫలితాలు హాస్యానందం మే,2023 సంచికలో ప్రచురించబడుతుంది.

## బాపురమణ కార్టూన్ పురస్కారం-2023



2022 జనవరి నుండి 2023 జనవరి దాకా ఏ మీడియాలోనైనా మీరు వేసిన కార్టూన్లోంచి మీకు బాగా నచ్చిన కార్టూన్ ఒక్కటంటే ఒక్కటి పంపిస్తే వాటిల్లో ఒక దానికి బాపు రమణ పురస్కారం ఇస్తూ సన్మానించాలని నిర్ణయించాం!
**8000 రూపాయల పురస్కారం**తో పాటు...
ప్రశంసా పత్రం, సత్కారం.

## శేఖర్ అవార్డు- 2023





ప్రముఖ కార్టూనిస్ట్ శ్రీ శేఖర్ పేరిట నిర్వహిస్తున్న **శేఖర్ అవార్డు 2023** కార్టూన్ పోటీకి **'నేటి చదువులు'** అనే అంశంతో కార్టూన్లు ఆహ్వానిస్తున్నాం!
**10,000 రూపాయల పురస్కారం**తో పాటు
ప్రశంసాపత్రం, మెమెంటో.

**కార్టూన్లు మాకు చేరవలసిన ఆఖరి తేదీ 1, ఏప్రియల్, 2023**

కార్టూన్లు ఈ మెయిల్‌కి పంపవలెను- hasyanandampoteelu@gmail.com

Hasyanandam March-2023. RNI No. APTEL 08387/01/1/2003-TC

ఉగాది శుభాకాంక్షలు!



చవకబారు వస్తువులు విలువైనవి కావు...
విలువైన వస్తువులు చవకగా ఉండవు!!

Jaquar

**Sambamurty Enterprises**
12-10-04, Convent Street, Vijayawada-520 001.
fone: 0866-2563824, 9676444548